## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:45 | ఆదివారం, సెప్టెంబర్ 7, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# గంగమ్మ ఒడికి బడాగణేశ్..

## ఘనంగా ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన ప్రక్రియ

ఖైరతాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, టెలిఫోన్ భవన్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు

# బాలాపూర్ లడ్డూ@రూ.35 లక్షలు

| సం. | దక్కించుకున్న వ్యక్తి | లడ్డూ ధర |
|---|---|---|
| 1994 | కొలను మోహన్‌రెడ్డి | రూ. 450 |
| 1996 | కొలను కృష్ణారెడ్డి | రూ. 18,000 |
| 1999 | కళ్లెం అంజిరెడ్డి | రూ. 65,000 |
| 2005 | ఇబ్రాం శేఖర్ | రూ. 2,08,000 |
| 2010 | కొడాలి శ్రీధర్‌బాబు | రూ. 5,35,000 |
| 2015 | మధన్‌మోహన్‌రెడ్డి | రూ. 10,32,000 |
| 2019 | కొలన్ రాంరెడ్డి | రూ. 17,60,000 |
| 2021 | రమేష్ యాదవ్, మర్రి శశాంక్‌రెడ్డి | రూ. 18,90,000 |
| 2022 | వంగేటి లక్ష్మారెడ్డి | రూ. 24,60000 |
| 2023 | దాసరి దయానంద్‌రెడ్డి | రూ. 27,00,000 |
| 2024 | కొలను శంకర్‌రెడ్డి | రూ. 30,01,000 |




హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గతేడాదికంటే ఈసారి లడ్డూ ధర రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ విజేత దశరథగౌడ్‌ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సన్మానించింది. 'బాలాపూర్ లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. ఆరేళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నా. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ లడ్డూ దక్కింది. ఎంతో సంతోషంగా ఉంది" అని దశరథగౌడ్ పేర్కొన్నారు.

# పులకించిన భక్తజనం





2లో

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

- అనంతపురంలో 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్' విజయోత్సవ సభ
- ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక
- మంత్రులు, కూటమి నాయకులతో సభా ఏర్పాట్లపై సమీక్ష
- వేదిక, పార్కింగ్, భోజన వసతిపై ప్రత్యేక శ్రద్ధ
- భద్రత, ట్రాఫిక్, తాగునీటి సౌకర్యాలపై సూచనలు
- నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత
- కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపు




2లో

## అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి

- ఎరువుల సరఫరాపై సిఎం సమీక్ష
- రాష్ట్రంలో ఎరువుల సరఫరా సవ్యంగా, డిమాండ్ మేరకు జరుగుతోందని అధికారుల నివేదన
- ప్రస్తుతం 77 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని వెల్లడి
- మరో పది రోజుల్లో అదనంగా 41 వేల టన్నుల ఎరువులు రానున్నాయి
- బాపట్ల, కృష్ణా, కడప జిల్లాల్లో కొరతను వెంటనే పరిష్కరించాలని సిఎం ఆదేశం
- వచ్చే రబీ నుంచి వెబ్‌ల్యాండ్, ఈ-పంట అనుసంధానంతో ఎరువుల పంపిణీ
- రైతుల అవసరాలకు అనుగుణంగా డేటా అనుసంధానం చేయాలని సూచన
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



2లో

## కేసీఆర్‌తో సమావేశమైన మాజీ మంత్రి హరీశ్‌రావు



2లో

## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత

మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

2లో

## తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకరం:



విజయవాడ: చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

2లో..

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

కాళేశ్వరంతో కమిషన్లు లాగారు

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



2లో

# వి. సి. గోపాల్ పై.. "సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఎంక్వయిరీ".. ఎప్పుడు...??

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 6 జనసముద్రం న్యూస్**

తాడేపల్లిగూడెం:–






ఉద్యాన యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా రెండోసారి నియమితులైన డాక్టర్ జానకిరామ్ గారి నియామకం చెల్లదని హై కోర్టు తీర్పునివ్వడంతో వైస్ ఛాన్సలర్ పదవి ఖాళీ అయ్యింది అయితే యూనివర్సిటీ లో సీనియర్ అయిన ప్రొఫెసర్ కు ఇంచార్జి వి.సి. గా నియమించాలని గవర్నర్ నిర్ణయం మేరకు అప్పటికే సీనియర్ అయిన డాక్టర్ పద్మావతమ్మ రిటైర్మెంట్ గడువు దగ్గర్లో ఉండడంతో ప్రభుత్వం ఆమె రిటైర్మెంట్ గడువు ముగిసే వరకు ఆగి తర్వాత సీనియర్ అయిన డాక్టర్ గోపాల్ ను ఇంచార్జి వి.సి. గా నియమించింది. గత ఆగష్టు 15 వ తేదీన డాక్టర్ గోపాల్ ఇంచార్జి వి. సి. గా ఛార్జ్ తీసుకున్నారు అయితే గోపాల్ రిటైర్మెంట్ గడువు ఈ ఆగష్టు 31 తో ముగిసింది. వి. సి. పదవీ కాలం ముగిసే నెల ముందే రిజిస్ట్రార్ ప్రభుత్వానికి తెలపాలి అంతేగాక మధ్యలో ప్రభుత్వానికి గుర్తు చెయ్యాల్సిన భాధ్యత రిజిస్ట్రార్ దే కానీ రిజిస్ట్రార్ ప్రభుత్వానికి ఉద్దేశపూర్వకంగానే ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అంతే గాక రిటైర్మెంట్ గడువు ముగిసిన రిటైర్డ్ చేస్తూ ఎలాంటి ఆర్డర్స్ ఇవ్వలేదు. అయితే ఇంచార్జి వి సి గా నియమిస్తూ గవర్నర్ ఇచ్చిన నియామక ఉత్తర్వులో "అంటిల్ ఫార్దర్" అనే వ్యాఖ్యన్ని ఆసరాగా చూపిస్తూ పదవీ విరమణ గడువు ముగిసినా రెగ్యులర్ వి సి లాగా ఆఫీస్ కు రావడం సంతకాలు చెయ్యడం దర్జాగా అధికారిక రాజబోగాలు అనుభవిస్తున్నారు. నిబంధనల ప్రకారం సర్వీసులో ఉన్నప్పుడు నోటిఫికేషన్ వెలువడిన సెర్చ కమిటీ సిఫార్సుతో ప్రభుత్వంచే వి. సి. గా నియమితులైన వ్యక్తి పదవీవిరమణ గడువు ముగిసిన తర్వాత మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు కొనసాగుతారు ఇది ప్రతీ ఉద్యోగికి తెలిసిన యూనివర్సిటీ మొత్తానికి పరిపాలన వ్యవహారాలు చూడాల్సిన రిజిస్ట్రార్ కు ఈ విషయం తెలియక పోవడం ఏంటని యూనివర్సిటీ ఉద్యోగులు విమర్శిస్తున్నారు. చివరికి ప్రభుత్వమే పదవీ విరమణ తేదీతో ఇంచార్జి వి సి గడువు ముగిసిందని లేఖ పంపేవరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు తెలియదని.. ఇక పాలనా పరమైన నిర్ణయాలు ఎలా తీసుకోని ఉంటారో, ప్రభుత్వం అంచనా వెయ్యాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతేగాక గోపాల్ వి సి గా ఉన్నన్నాళ్ళు రిజిస్ట్రార్ నిబంధనలకు వ్యతిరేకంగా అనేక ఆర్డర్లు ఇచ్చారని వి సి మరియు రిజిస్ట్రార్ కలసి అనేక మందిని ట్రాన్సఫర్ పాలసీకి వ్యతిరేకంగా బదిలీలు చేసి మళ్ళీ వెంటవెంటనే బదిలీలు రద్దు చెయ్యడం..! కొందరికి కావాల్సిన చోటికి చెయ్యడం, గిట్టని వారిపైన కక్ష సాధింపుకు పాల్పడటం లాంటివి చేసారని..

ఈ బదిలీల్లో అనేక లక్షలు చేతులు మారినట్లు విశ్వాసనియ సమాచారం... తమ తప్పులను అధికార దుర్వినియోగలను అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి సమాచార హక్కు చట్టం క్రింద అడిగిన సమాచారాన్ని కూడా ఇవ్వకుండా కాలయాపన చెయ్యడం సమాచార హక్కు చట్ట నిబంధనలను ఉల్లంగించడం జరుగుతుందని అంతేగాక పరిపాలనా పరమైన అవగాహనా లేని ఇలాంటి వ్యక్తికి రిజిస్ట్రార్ గా కొనసాగే అర్హత లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి రిజిస్ట్రార్ ను పదవి నుండి తొలగించాలని మరియు అధికార దుర్వినియోగనికి పాల్పడిన వి సి పైన తనకు సహకరించిన క్రింది స్థాయి అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యోగుల్లో అధికారాన్ని ఎలాగైన వాడుకోవచ్చని ఏమీ చేసిన చెల్లుబాటు అవుతుందనే భావన కలుగుతుందని ఉద్యోగులు కోరుతున్నారు... అంతేగాక గోపాల్ విసి పదవిలో ఉండగా జరిగిన అనేక అక్రమ నియమకాలు కన్వర్షన్ లో ఇతర అక్రమ ఆర్డర్లు పైన, విజిలెన్స్ దర్యాప్తు (ఎంక్వయిరీ) జరుగుతున్నవి. అవి పెండింగ్ లో ఉండగా రిటన్ అవుతున్నా వి. సీ. గోపాల్ కి పెన్సినరీ బెనిఫిట్స్ ఎలా చెల్లిస్తారు, అని ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు చర్చించుకుంటున్నారు...

**●ఎదురుచూస్తున్నా ఆంధ్ర రాష్ట్రం అగ్రికల్చరల్, హార్టికల్చరల్ %ఉ% వెటర్నరీ ఉద్యోగులు...!!**

**●వి. సీ. గోపాల్ పై విజిలెన్స్ ఎంక్వయిరీ ఉండగా పెన్సినరీ బెనిఫిట్స్ ఎలా చెల్లిస్తారు అని ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు చర్చించుకోవడం..!!**

**●ఉద్యాన యూనివర్సిటీ ఇంచార్జి వి.సి. పదవీ విరమణ తేదీ 31 ఆగష్టు తో ముగిసినా రిటైర్మెంట్ చెయ్యని రిజిస్ట్రార్...!!**

**●రిటైర్మెంట్ గడువు ముగిసినా యూనివర్సిటీ వస్తున్న ఇంచార్జి వైస్ ఛాన్సలర్...!! వైస్ ఛాన్సలర్ సీట్ లో కూర్చుంటున్న.. "ఇంచార్జి వి. సి"....!!**

**●యధావిధిగా దస్త్రాలు పంపిస్తున్న రిజిస్ట్రార్..! సంతకాలు పెడుతున్న రిటైర్డ్ ఇంచార్జి వైస్ ఛాన్సలర్...!!**

**●నిబంధనలను ఉల్లంగించి, ఇష్టారీతినా ప్రవర్తిస్తున్న ఇంచార్జి వైస్ ఛాన్సలర్.. మరియు రిజిస్ట్రార్..!!**

**●ఇంచార్జి వి.సి. మరియు రిజిస్ట్రార్ వింత ప్రవర్తన..!! ఆశ్చర్యపోతున్న ఉద్యోగులు..!!**

# అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని, రైతులకు డిమాండ్ మేరకు ఎరువులు అందుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలిపారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్.పి.లు, వ్యవసాయ శాఖ అధికారులతో సి.ఎం. చంద్రబాబు శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

రైతుల నుంచి తాను నేరుగా తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా సిఎం సమీక్షించారు. అధికారులు, జిల్లాల నుంచి వచ్చిన సమాచారాన్ని పోల్చి చూసి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. మరో 10 రోజుల్లో 41 వేల టన్నుల ఎరువులు అదనంగా రాష్ట్రానికి రానున్నాయని తెలిపారు.

బాపట్ల, కృష్ణా, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఎరువుల కొరతను పరిష్కరించడానికి ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని సిఎం సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, ఎరువుల లభ్యత గురించి రైతులకు వివరించి వారికి భరోసా కల్పించాలని ఆయన ఆదేశించారు.

వచ్చే రబీ నుంచి వెబ్‌ల్యాండ్, ఈ–పంట అనుసంధానంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువుల పంపిణీ చేయాలని, దీని కోసం అవసరమైన డేటా అనుసంధానం చేయాలని అధికారులకు సి.ఎం. సూచించారు. అధికారుల సత్వర స్పందన, సమన్వయంతో ప్రజలు ప్రభుత్వాన్ని గుర్తిస్తారని ముఖ్యమంత్రి వారికి తెలిపారు.

# పులకించిన భక్తజనం



**శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం**
**ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ**
**మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి**

మొదటిపేజీ తరువాయి

వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, –టె–లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷–లఫ్లైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు– ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు– చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, –టె–లిఫోన్ భవన్, తెలుగు తల్లి లఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహగణపతితో పాటు– అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.

# యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

మొదటిపేజీ తరువాయి

కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు– బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 10న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పర్యటన సందర్భంగా, స్థానిక జి.ఎం.ఆర్. ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ సమీపంలో నిర్వహించనున్న 'సూపర్ సిక్స్ – సూపర్ హిట్' విజయోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను మంత్రుల బృందం పరిశీలించింది. ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పనులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి. నారాయణ, ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు సభ ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, బికే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా చైర్మన్ వరుణ్, రాష్ట్ర నాయకులు కె. రవీంద్ర (నాని), కిలారి రాజేష్, చిలక మధుసూదన్ రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా బి.జె.పి. అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బి.వి. వెంకట రాముడు తో కలిసి సమీక్షించారు.

సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రులు సూచించారు. పాల్గొనే వారికి ఇబ్బందులు లేకుండా పార్కింగ్, భోజన వసతి, వేదిక ఏర్పాటు, భద్రత, ట్రాఫిక్ సడలింపు చర్యలు, త్రాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనుల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ విజయోత్సవ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని మంత్రులు ప్రెస్ మీట్‌లో పిలుపునిచ్చారు.

# తెలంగాణ మలిబిడ్డ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా నివాళులు.....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, తెలంగాణకు మొట్టమొదటి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించిన సుజలదాత,అభినవ వివేకానంద, యువజన సంఘాల వారధి, భువనగిరి ముద్దుబిడ్డ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ శ్రీ జిట్టా బాలక్రిష్ణా రెడ్డి గారి మొదటి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వారి విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. రైతు బజార్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంతకుముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు మరియు బ్లడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారి సతీమణి జిట్ట సునీత బాలకృష్ణారెడ్డి మరియు వారి కుటుంబ



సభ్యులు,భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ , మున్సిపల్ మాజీ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఎనబోయిన ఆంజనేయులు పట్టణ పుర ప్రముఖులు మరియు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మరియు కార్యక్రమా నిర్వాహకులు చిలుగురి సత్తిరెడ్డి, రత్నపురం శ్రీనివాస్, ముద్దం సత్యం,



దాసరి శ్రీనివాస్,అర్జున్ రెడ్డి, ఎండీ రావూఫ్,బరిగే శంకర్, దండబోయిన నవీన్,సేవర్తి మధు,కీసరి మల్లా రెడ్డి,రొయ్యల పవన్ కుమార్,కాసాని వినోద్,రాంపల్లి శ్రీకాంత్, ముదిగొండ సతీష్, మాస్కు నర్సింహా,అన్నంపట్ల నవీన్, దశన్, రత్నపురం రామకృష్ణ, శివశకర్, శంకర చారీ, వంగూరి స్వామి, బలం రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సింగర్ రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.06) జనసముద్రం న్యూస్**
బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని టీమ్ ఏకదంతా ఆధ్వర్యంలో నిలిపిన గణేష్ మండపం వద్ద నెమరగోముల గ్రామానికి చెందిన సింగర్ ఆముదాల రాజేందర్ గౌడ్ ( శ్రీ భవాని భజన మండలి) ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు,భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బుల్లెట్ యూత్ అసోసియేషన్ తాజ్పూర్ గణనాథుని ప్రత్యేక పూజలు పాల్గొన్న సీఐ

- **వినాయకుడి అన్నదానం..**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బుల్లెట్ యూత్ అసోసియేషన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి రూరల్ సి ఐ చంద్రబాబు ఎస్ ఐ అనిల్ కుమార్ గణనాథుని పూజలో పాల్గొని అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ ప్రజలు మరియు బుల్లెట్ యూత్ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైనారు.





# వాసవి వాగ్దేవి క్లబ్ సేవలో అగ్రగామి

- **సేవా కార్యక్రమంలో భాగంగా పాత్రికేయులకు సన్మానం**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 06**
వాసవి వాగ్దేవి క్లబ్ వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ క్లబ్ సభ్యులు సమాజంలో అవసరమైన ప్రతి రంగంలో సేవా దృక్పథంతో ముందుకు వస్తున్నారు.పేద విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, పాఠశాల కిట్లు, నోట్‌బుక్స్, యూనిఫార్ములు అందించడం ద్వారా వారి విద్యా ప్రయాణానికి తోడ్పాటు అందిస్తున్నారు.ఆర్థికంగా బలహీన వర్గాల రోగులకు వైద్య సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ప్రాణాధారమవుతున్నారు. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, వికలాంగుల ఆశ్రమాల్లో ఆహారం, బట్టలు పంపిణీ చేసి వారితో పండుగలు జరుపుకోవడం ద్వారా సేవాస్ఫూర్తిని



చాటుతున్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పంపిణీ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించే ప్రచారం, శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత కోసం స్వయం ఉపాధి శిక్షణలు, కుట్టు యంత్రాల పంపిణీ, వృత్తి నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.సహజ విపత్తులు వచ్చిన సందర్భాల్లో తక్షణ సహాయం అందించడానికి ముందుంటూ, ఆహారపదార్థాలు, దుస్తులు, మందులు పంపిణీ చేస్తున్నారు. సామాజిక బాధ్యతను మించిన సేవ భావనతో, వాసవి వాగ్దేవి క్లబ్ సమాజానికి అండగా నిలుస్తోంది. వాసవి మాత వాగ్దేవి ఆశీస్సులతో ఈ సేవా యజ్ఞం నిరంతరంగా కొనసాగుతుందని క్లబ్ సభ్యులు తెలిపారు. పాత్రికేయుల సన్మానం సేవా కార్యక్రమంలో భాగంగా వాసవి వాగ్దేవి క్లబ్ వారు పాత్రికేయులను ప్రత్యేకంగా సన్మానించారు. సమాజానికి అద్దం పట్టే పాత్రికేయుల సేవను గుర్తించి, వారికి శాలువాలు కప్పి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ %-%మీడియా సమాజానికి మార్గదర్శక దీపంలా నిలుస్తోంది. జర్నలిస్టులు చేస్తున్న అహర్నిశ కృషి వలనే సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొనిన వాసవి క్లబ్ పెద్దలు పద్మ అరుణ ఐపీసీ ఆఫీసర్ పాత రాధా కిషన్ రీజన్ చైర్పర్సన్ వాగ్దేవి క్లబ్ అధ్యక్షురాలు రూప శ్రీ ప్రధాన కార్యదర్శి వజ్జల రాజమణి కోశాధికారి గంపహారిణి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొనిన వాసవి క్లబ్ పెద్దలు పద్మ అరుణ ఐపీసీ ఆఫీసర్ పాత రాధా కిషన్ రీజన్ చైర్పర్సన్ వాగ్దేవి క్లబ్ అధ్యక్షురాలు రూప శ్రీ ప్రధాన కార్యదర్శి వజ్జల రాజమణి కోశాధికారి గంపహారిణి. పాల్గొన్నారు

# చేవెళ్లలో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్ట్ ప్రారంభం

**చేవెళ్ల : జనసముద్రం న్యూస్ ( సెప్టెంబర్ 06)**
చేవెళ్ల పట్టణంలో న్యాయసేవలను మరింత అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో నిర్మించిన అడిషనల్ జూనియర్ సివిల్ కోర్ట్‌ను శనివారం హైకోర్టు న్యాయమూర్తి అభినంద్ కుమార్ షేవిలి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు జడ్జీలు, స్థానిక ఎమ్మెల్యే, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కొత్త కోర్టు ప్రారంభం వల్ల స్థానిక ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని హాజరైన వారు అభిప్రాయపడ్డారు.



# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెరిగిన హమాలి రేట్లు: పల్లా దేవేందర్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6. నల్గొండ జిల్లా. దేవరకొండ**
ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండ లోని ఎరువుల షాపుల దిగుమతి హమాలి రేట్లు పెంచుకోవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి తెలిపారు.శనివారం దేవరకొండ మార్కెట్ యార్డ్ లో జరిగిన ఫెర్టిలైజర్స్ షాప్ ల యాజమాన్యం మరియు ఏఐటీయూసీ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పరస్పర అంగీకారము మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలిరేట్లూ పెంచుకోవడం జరిగిందని దేవేందర్ రెడ్డి తెలిపారు. రెండు సంవత్సరాలకొకసారి జరిగే అగ్రిమెంట్లో గతము లో ఉన్నటువంటి రేట్లపై 15% ఆధనంగా




పెంచుకోవడం జరిగినది అన్నారు. ఎగుమతి దిగుమతి హమాలి రేట్ల తో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తీర్మానించారు. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి అండగా నిలబడి నిరంతరము రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. ఆసంగటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడం వల్ల లక్షలాదీ మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.ఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి జే వెంకట్రాములు ఫెర్టిలైజర్స్ అసోసియేషన్. అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కోశాధికారి దాచేపల్లి రమేష్ నీలా రవి జాఫర్ ఈ లింగయ్య పాపయ్య శివ ,కొండల్ రెడ్డి ,రాములు తిరుపతయ్య రవీందర్ రెడ్డి హమాలి యూనియన్ అధ్యక్షులు నీలా వెంకటయ్య కార్యదర్శి గోదాస్ కృష్ణయ్య కడారి శీను జంగయ్య దనయ్య సైదులు వీరయ్య సత్తయ్య వెంకటయ్య సత్యనారాయణ లింగయ్య అంజి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రిని నిర్మల సీతారాం రామన్ ను కలిసి జీఎస్టీ పై కొన్ని మార్పులు చేయమని వినతి..

- **బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్...**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ ఊట్కూరి అశోక్ గౌడ్ ఈరోజు కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ జిఎస్టి పై కొన్ని మార్పులు చేయడం ఇప్పటి నాలుగు జిఎస్‌టి స్లాబ్‌ల స్థానంలో ఇప్పుడు కేవలం 5 శాతం, 18 శాతం పన్ను రేట్లే ఉండేలా నిర్ణయం వల్లసామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుంది అన్నారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి, కేంద్ర మంత్రివర్యులు శ్రీమతి నిర్మల సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కేజీబీవీ స్కూల్ కాలేజీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.06) జనసముద్రం న్యూస్**
భువనగిరి పట్టణంలోని కేజీబీవీ స్కూల్,కాలేజీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.కిచెన్ గదిని పరిశీలించి,మెనూ ప్రకారం విద్యార్థులకు పెట్టాల్సిన భోజనం పరిశీలించారు.మెనూ టమాటా గుడ్డు కర్రీ చేయాలి కదా ఎందుకు చేయలేదు అని ఎస్ఓ ని అడిగితే గుడ్లు టెండర్ తీసుకున్న వ్యక్తి సరఫరా చేయడం లేదని చెప్పడంతో,సంబంధిత టెండర్ దారుడుతో ఫోన్ మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు.త్వరలో గుడ్లు సరఫరా చేయిస్తానని చెప్పారు.



# లంబాడీలు తెలంగాణ భూమి పుత్రులే, వలసవాదులు కారు :గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 నల్గొండ జిల్లా. దేవరకొండ**
1956లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం లంబాడీలు (లంబడాస్, బంజారాస్, సుగాలిస్, లంబాడిస్) షెడ్యూల్డ్ ట్రైబ్స్ ( ఎస్ టి) జాబితాలో చేరారని, ఈ హక్కులను ఎవరూ రద్దు చేయలేరని స్పష్టం చేశారు శతాబ్దాలుగా తెలంగాణలో అడవులు, పల్లెల్లో నివసిస్తున్న లంబాడీలను వలసవాదులుగా చూపించడం పూర్తిగా తప్పుడు ప్రచారమని, సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు కూడా లంబాడీలను ఎస్ టి లుగా స్పష్టంగా గుర్తించాయని, 1976లో వచ్చిన షెడ్యూల్డ్ క్యాస్టస్ %ఆ% షెడ్యూల్డ్ ట్రైబస్ ఆర్డర్స్ (అమెండమెంట్) యాక్ట్ ద్వారా ఈ హక్కు మరింత బలపడిందని గుర్తు చేశారు. స్వయంబాబురావు, తెల్ల వెంకటరావు లాంటి వారు తమ రాజకీయ భవిష్యత్తు కోసం గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారం ద్వారా సమాజాన్ని మోసగించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. వీళ్ళ మాటలు నమ్మకూడదని,



గిరిజనులు నిజానిజాలు తెలుసుకొని ఒక్కటిగా నిలబడాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన మాట్లాడుతూ ఇలాంటి చెడ్డ పురుగులు రాజకీయ స్వార్థం కోసం గిరిజన సమాజాన్ని వాడుకోవడం అసహ్యం కలిగించే విషయం అని, వీరిని వెంటనే వారి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమాజం వీరికి తగిన బుద్ధి చెప్పాలని, ఎప్పటికీ ఇలాంటి కుట్రలను సహించబోమని హెచ్చరించారు అదేవిధంగా లంబాడీలు తెలంగాణ భూమిపుత్రులు, వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కేతావత్ బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు.

# వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయాలి

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6, 2025:**
వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ - 2007, రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్ (టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్.) ఆన్లైన్ పోర్టల్ ద్వారా / మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ లో కేసులు దాఖలు చేసే విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని, ఈ నేపథ్యంలో టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు తమ హక్కులను రక్షించుకోవడానికి, సమస్యల పరిష్కారం కోసం పోర్టల్ వేదికను వినియోగించుకోవాలని తెలిపారు.



# ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలి

● వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి
● కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ,సెప్టెంబర్ 6

నేటి బాలలను రేపటి భావి పౌరులుగా ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలో కొత్తపల్లి స్వాగత్ ఫంక్షన్ హాలులో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నైతిక విలువలు



బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి.. వారిలో ఆత్మవిశ్వాసం నింపి చదువుకునేలా చూడాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనించాలని సూచించారు.ప్రాథమిక పాఠశాలల టీచర్లు విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. మమ్మల్ని సంప్రదిస్తే ప్రభుత్వం తరపున ప్రైవేటు పాఠశాలల టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా



ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్. హెచ్వీ.ఆర్) లో అన్ని పాఠశాలలు పాల్గొనాలని సూచించారు. డీ.ఇ.ఓ చైతన్య జైనీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువు ఒక్కటే విద్యార్థుల తలరాతలు మారుస్తుంది

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.06) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలోని హారిక హై స్కూల్ 37వ వార్షికోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.పాఠశాలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ 37 సంవత్సరాలుగా బీబీనగర్ మండల పరిసర ప్రాంతాల ప్రజల విద్యా సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థిని,విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందిస్తూ దేశ అభివృద్ధిలో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని అభినందనలు తెలియజేశారుఇకముందు కూడా ఎందరో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.చదువు ఒక్కటే విద్యార్థుల తలరాతలు మారుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,స్కూలు యాజమాన్యం విద్యార్థిని,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెమాను నారయ్య మృతి బాధాకరం

● బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 నల్గొండ జిల్లా. దేవరకొండ



డిండి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన వడ్డెమాను నారయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం ఖానాపూర్ గ్రామంలో నారయ్య మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నారయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నారయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట సూదిని కృష్ణా రెడ్డి, బొడ్డుపల్లి జయంత్,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరామ, వడ్డెమాను శంకర్, లక్ష్మయ్య,తదితరులు ఉన్నారు.

# గణనాథుడి లడ్డును కైవసం చేసుకున్న బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎం ఎ.మజీద్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.06) జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలోని క్రిస్టల్ టౌన్షిప్ ఆవరణలో వినాయక భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినటువంటి గణనాథుని యొక్క నవరాత్రులలో నిమజ్జన శోభాయాత్రలో భాగంగా క్రిస్టల్ టౌన్షిప్ బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎంఏ మజీద్ బాబా ఆ యొక్క భక్త భజన మండలి వారు నిర్వహించిన వేలంపాటలో నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి గణనాథుని యొక్క లడ్డును వేలంలో కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఏ మజీద్ బాబా మాట్లాడుతూ కులాలకు మతాలకతీతంగా భువనగిరి



పట్టణంలో ఎక్కడా లేనటువంటి విధంగా క్రిస్టల్ టౌన్షిప్ వెంచర్లో అందరూ ఐకమత్యంతో గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ వినాయక భక్త భజన మండలిని ఏర్పాటు చేసుకుని,నవరాత్రులు గణనాథుని యొక్క పూజలను చాలా ఘనంగా నిర్వహించడం, భక్తిశ్రద్ధలతో ఇలాంటి కార్యక్రమాలు స్నేహభావాన్ని పెంపొందించే విధంగా కులాలతో మతాలతో ఈ రాష్ట్రంలో గాని,దేశంలో గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలిసిమెలిసి ఉండేటట్టు ఈ యొక్క వెంచర్లో పూజలు అందుకున్నటువంటి గణనాథుని యొక్క భక్త భజన మండలి స్ఫూర్తిగా ఉండాలని,ఇదే స్ఫూర్తి దేశవ్యాప్తంగా కొనసాగే విధంగా ఆ భగవంతుడు ఆశీర్వదించాలని,ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖంగా జీవించే విధంగా ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ లుక్ మెన్స్ వేర్ మరియు శ్రీ మణికంఠ బ్యాటరీ సేల్స్ సర్వీస్ షాప్ ల ప్రారంభోత్సవం

● ముఖ్యఅతిథిగా మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.06) జనసముద్రం న్యూస్



పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ గ్రామంలో అవుట్ లుక్ మేన్స్ వేర్ ను మరియు శ్రీ మణికంఠ బ్యాటరీ సేల్స్ అండ్ సర్వీస్ షాప్ ను వారి యాజమాన్యల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఘనపురం గ్రామ మాజీ సర్పంచ్ నానావత్ రూప్ సింగ్ నాయక్,టీం రేవంతన్న రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఘనపురం గౌడ సంఘం అధ్యక్షులు వేముల పరమేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుర్జకుంట నర్సింహా,మేడ్చల్ నియోజకవర్గం ఎస్టి సెల్ అధ్యక్షులు నానవత్ సురేష్ నాయక్,నాయకులు వేముల శ్రీనివాస్ గౌడ్,బత్తుల రాజు గౌడ్,వడ్త్యా దేవ్ సింగ్ నాయక్,అవుట్ లుక్ మేన్స్ వేర్ యాజమాన్యం రామావత్ అమర్ సింగ్ నాయక్,రామావత్ హీరు నాయక్,మణికంఠ యాజమాన్యం మడ్డి కృష్ణ గౌడ్,కిస దిలీప్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ..

● నూతన రీజినల్ ఎస్పీడీసీఎల్ కమిటీ ఎన్నిక...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం యాదాద్రి సర్కిల్ నూతన రీజనల్ కమిటీని ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు మరియు సెక్రెటరీలా సమక్షంలో ఎన్నికలు జరిగినవి ఇట్టి ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు శ్రీదొడ్డి యాదగిరి ఉపాధ్యక్షులు శ్రీమతి యాట స్వరూప ప్రధాన కార్యదర్శి శ్రీ బోయ మల్లేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు లుంబా నాయక్ సంయుక్త కార్యదర్శి



శ్రీ బి.సుదర్శన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎస్. జైపాల్ జిల్లా కోశాధికారి శ్రీ వి. మల్లేష్ మరియు కార్యవర్గ సభ్యులు కే.కృష్ణవేణి డి.సుధీర్ పి. నరసింహ వి. గోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇట్టి సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు శ్రీ ఆర్. సుధీర్ కుమార్ సూపర్ ఇంటెంట్ ఇంజనీర్ యాదాద్రి సర్కిల్ గారు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో %ఖాణజూ% కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జే.నరసింహ ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట శ్రీకాంత్ కోశాధికారి డి.శ్రీనివాస్ మహేష్ రఘునాథ్ మరియు డివిజన్ అధ్యక్షులు జానకిరామ్ కార్యదర్శులు పి. శ్రీనివాస్ జి. చిన్నా నాయక్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్. సూర్య నారాయణ కార్యదర్శులు ఎం.బిక్షపతి బి.జంగయ్య సంయుక్త కార్యదర్శి యం. లింగస్వామి సబ్ డివిజన్ లీడర్లు డి.అశోక్ సిహెచ్. భాస్కర్ పి.మహేష్ కే. నరసింహ వెంకన్న మరియు సెక్షన్ లీడర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హ్యాండ్లూమ్ టెక్స్టైల్ క్లాత్ మార్కెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవం ఎన్నిక...

● అల్లేం బాల్ లింగం ను ఘనంగా సన్మానించిన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి బిక్షపతి..

యాదాద్రి భువనగిరి జనసముద్రం న్యూస్:



భువనగిరి పట్టణంలోని హైడ్లు టెక్స్టైల్స్ క్లాత్ మార్కెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా అల్లేం బాల్ లింగం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి ఆధ్వర్యంలో అల్లం బాల్ లింగం కు వారినీ పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎన్నో ఉన్నత మరిన్ని పదవులను చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి రాములు, ఎలిమినేటి కుమార్ ,అమృత ఆంజనేయులు , శ్యామల కనకరాజు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు





యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.06) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నేత,స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు.ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణారెడ్డి భువనగిరి నియోజకవర్గానికి,బీబీనగర్ మండలానికి చేసినటువంటి సేవలను కొనియాడుతూ జోహార్లు అర్పించడం జరిగింది.అనంతరం మండల పరిధిలోని కొండమడుగు మెట్టు వద్ద గల శ్రీ మంగళ మైసమ్మ దేవాలయంలో జిట్టా బాలకృష్ణారెడ్డి యువసేన కొండమడుగు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, కొంతం లింగయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్,మన్నే బాలరాజు,మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అయిలయ్య,నాయకులు గడ్డం బాల్ రెడ్డి, చింతల లక్ష్మీనారాయణ,పిట్టల అశోక్, సోమారం శంకర్, సోము రమేష్ కుర్మా,చిన్నగళ్ళ ఇస్తారి, పంజాల రమేష్ గౌడ్,నారగోని మహేష్,పంజాల శ్రీకాంత్ గౌడ్,కొంతం భాస్కర్ గౌడ్,రక్తాన్ని కృష్ణ,కనకబోయిన రాజ మల్లేష్,జక్కి నగేష్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రామసాని నివాస్ రెడ్డి,కాటం గౌడ్,మరియు మండల మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల మండల, జిల్లా నాయకులు, జిట్టా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గణేష్ మండపాలని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు తో ఎర్రబెల్లి సతీష్ రావు

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 7



శేరిలింగంపల్లి నియోజికవర్గంలోని ఆదిత్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో, రామకృష్ణ నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మరియు ఇతర కాలనీల్లో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలలో ముఖ్య అతిథులుగా పాల్గొని విఘ్నేశ్వర స్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం భక్తులకు అన్నం ప్రసాదం ను .ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
టి ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథి చేతుల మీదుగా మరియు జిల్లా డిసిపి ఆకాంకష్ యాదవ్ మరియు భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి భువనగిరి ఏసిపి రాహుల్ రెడ్డి భువనగిరి ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి ప్రారంభించిన ఈ సందర్భంగా సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ కె ఫౌండేషన్ భువనగిరి గంజ్ వినాయక చౌరస్తా లో నిమజ్జన ప్రసాద పంపిణీ శిబిరాల వద్ద ( 9 ) నవరాత్రులు జరుపుకొని నిమజ్జనం



కి వెళ్తున్న సందర్భంగా భువనగిరి పట్టణ మరియు మండల ప్రజలందరికీ గణేష్ నిమజ్జనం శుభాకాంక్షలు తెలియజేస్తూ టిఆర్కె ఫౌండేషన్ వారికి మరియు ఆర్గనైజేషన్ చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే భవిష్యత్తులో కూడా పెద్ద ఎత్తున ప్రసాద పంపిణీ చేపట్టాలని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించిన తంగళ్ళపల్లి రవికుమార్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, పి ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ తంగళ్ల పల్లి రవికుమార్ 35 వ మాజీ వార్డ్ కౌన్సిలర్ తంగెపల్లి శ్రీవాణి , మాజీ కౌన్సిలర్లు పచ్చళ్ల హేమలత జగన్ నజీమా సుల్తానా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ చామల యువసేన అధ్యక్షుడు హీరేకర్ శ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్కల ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్, తంగళ్ళపల్లి సురేష్ కుమార్ చింతం కిష్టయ్య, అంజన్, ఎండీ తాహార్, ఎండి కరీముద్దీన్, ఎండీ చాంద్ భాయ్ బేలిదే వెంకటేశ్, జెల్ల వెంకటరమణ, చందుపట్ల విశ్వేశ్వరరావు, వాసం రాము, ఎండీ,ఫయాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

- **గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు. ఈ రోజు నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని



ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని



కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలియజేసారు.

# పినపాక జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బియ్యం వితరణ.

**పినపాక,జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 7.**
పినపాక మండలంలోని పినపాక జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు డే సందర్భంగా మానవతా దృక్పథంతో పినపాక జర్నలిస్టుల సంఘం పినపాక గ్రామానికి చెందిన కొండ్రు వీరయ్య ఆకస్మికంగా కన్నుమూసిన నేపథ్యంలో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిని గమనించిన పినపాక జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు ముందుకు వచ్చి మృతుని కుటుంబానికి 25



కేజీల బియ్యం వితరణ చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన జర్నలిస్టుల సంఘం ఎల్లప్పుడూ ప్రజల పక్కనే ఉంటుందని, అవసరమైన చోట సహాయం చేసేందుకు ముందుంటుందని హామీ ఇచ్చారు. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాకుండా భవిష్యత్తులో కూడా తగినంత సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సంఘం నాయకులు మాట్లాడుతూ “జర్నలిస్టు అంటే కేవలం వార్తలు రాయడమే కాదు, సమాజానికి అవసరమైన సందర్భంలో అండగా నిలబడటమూ “ అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కొత్త దామోదర్, సత్రపల్లి సారయ్య ,గోడిశాల చంద్రం, కన్నె రమేష్, అత్తే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు డే వేడుకలు.

**పినపాక, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 7.**
పినపాక “ సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ “ ఆధ్వర్యంలో జర్నలిస్టు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులో జర్నలిస్టు వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడమే జర్నలిజమని తెలిపారు. ప్రతి సమస్యను వెలికి తీసి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలను తీర్చడంలో పాత్రికేయుల పాత్ర ముఖ్యమని



తెలియజేశారు. కొంతమంది పాత్రికేయులు పెద్ద , చిన్న అని వ్యత్యాసం చూపుతూ విషం చిమ్ముతున్నారని, పత్రికల విలువలను దిగజారుస్తున్నారని అధికారులు ఈ విషయాన్ని గమనించాలని, ప్రజా సమస్యలను గుర్తిస్తూ, నిత్యం ప్రజల పక్షాన నిలబడటమే జర్నలిజం అని తెలిపారు. జర్నలిస్టు వృత్తిని నీతి నిజాయితీతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, ఉపాధ్యక్షులు యాకన్నా, ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజశేఖర్, ట్రెజరర్ గుమాస్ వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు బోడ లక్ష్మణ్, కొంపెల్లి మల్లేష్, సహాయ కార్యదర్శి కొంపల్లి నాగేష్, క్రీడా విభాగం రేసు కోటి, సభ్యులు గొడిశాల యోగి, దిలీప్, ఎండి రియాజ్, దొడ్డ శ్రీనివాస్, తోకల శంకర్, మొదలైన వారు పాల్గొన్నారు.

# ఘనంగా లడ్డు వేలంపాట...

- **వేలం లో గణపతి లడ్డూను దక్కించుకున్న బొల్లవేని రాజు..**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సెప్టెంబర్ 6**
హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామం బీసీ కాలనీలో సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పది రోజులగా గణనాధుని పూజలు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం రోజు నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో బొల్లవేణి రాజు 36వేల 116 రూపాయలకు



లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బీసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ సభ్యులు గణనాధుని ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యములతో ఐక్యమత్యంతో కలిసి మెలిసి సంతోషంగా జీవించే విధంగా చూడాలని ఆ గణనాధుని వేడుకొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, చందుపట్ల రాజమౌళి, మాజీ ఉపసర్పంచ్ చందుపట్ల రాజేందర్,బొల్లవేని పోచయ్య ,కంకణాల పరశు రాములు, గాజుల హరీష్ ,గోలి రంగారెడ్డి, చాతిరి శరత్ ,బొల్లావేని అజయ్ , చింత సారయ్య ,మంతెన సురేందర్ ,మామిడి రమేష్ ,కంకణాల శ్రీకాంత్ బొల్లేవేని వెంకటేష్ ,లోకిని శ్రీనివాస్, గోగుల కిరణ్ ,కొంపెల్లి వాసుదేవరెడ్డి ,కంకణాల సదానందం తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాలలో పోలీస్ బందోబస్తులో తొలిసారిగా ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్‌జెండర్లు

- **గణేశ్ నిమజ్జనోత్సవం బందోబస్తు లో ఎస్పీ అశోక్ కుమార్**
- **హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండవ జిల్లా జగిత్యాల**



**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (సెప్టెంబర్ 6)**
జగిత్యాల జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనోత్సవం బందోబస్తులో ట్రాన్స్‌జెండర్‌లచే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం జరిగింది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ముఖ్యమైన ప్రజా సేవా కార్యక్రమ బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచిందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు., చింతకుంట వద్ద గణేశ్ నిమజ్జన బందోబస్తులో ట్రాన్స్‌జెండర్‌లను భాగస్వామ్యం చేయడం వల్ల సమాజంలో ప్రతి వర్గానికీ గౌరవం, మర్యాద, సమానత్వం అందించే మంచి సందేశం వెళ్తుంది అని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. తమదైన జీవనశైలిలో ఉండే వీరికి సమాజంలో వివక్షను పోగొట్టడానికి ట్రాఫిక్ వీధుల్లోకి తీసుకోవడం జరిగింది అని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో 11 మంది ట్రాంజెండర్లు ట్రాఫిక్ విదులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచిందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.

# సమాజ చైతన్యంలో జర్నలిస్ట్ ల పాత్ర అద్వితీయం : సామాజిక కార్యకర్త కర్నె రవి.

**మణుగూరు, జన సముద్రం న్యూస్ ,సెప్టెంబర్ 7.**



సమాజాన్ని చైతన్యపర్చడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి అన్నారు. జర్నలిస్ట్ డే సందర్భం గా సీనియర్ జర్నలిస్టు ఈరెల్లి కిషోర్, మారాసు సుధీర్ లను శాలువాలు కప్పి పూల మొక్క ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జర్నలిస్టులు పేదలకు మేలు చేసే వార్తలు, కథనాలు రాయాలని,చట్టాలపై పేదలకు అవగాహన కల్పించేలా వార్తలు రాసి, ప్రజలను చైతన్య పరచాలన్నారు. జర్నలిస్టులు ఎప్పుడు అద్దంలా ఉండాలని, విలువలు పెంపొందించుకోవాలని, నిజమైన వార్తలు ప్రచురించాలని, విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుందని అభిప్రాయ పడ్డారు. మండలం లోని జర్నలిస్టు లకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించి ఇంటి స్థలా లు పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం కే ఎం రాజు,సామాజిక సేవకులు కర్నేబాబురావు పాల్గొన్నారు.

# ఇక సాధారణ భక్తునిగానే ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుంటా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఆగస్టు 6)**
తను ఆలయానికి వచ్చిన ప్రతిసారి పూర్ణకుంభ స్వాగతం, మంగళ వాయిద్యాల అవసరం లేదని, నేను స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి అయినా సాధారణ భక్తునిగా ఆలయంకు వస్తానని అధికారులు అర్చకులు ఇక తనకు ఎలాంటి ఆలయ మర్యాదలు చేయవద్దని, ప్రత్యేక ప్రోటోకాల్ సందర్భాల్లో తప్ప ప్రతిసారి మర్యాదలు అవసరం లేదని అన్నారు .

# విజయ గణపతి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 7**



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు కెపిహెచ్బి డివిజన్ 9వ ఫేస్ లోని విజయ గణపతి దేవాలయం నందు శనివారం నాడు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాలనీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించి ప్రజలందరికీ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు కలగాలని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# తాండూరు - గానుగాపూర్ నూతన బస్సు సర్వీసు ప్రారంభం

- **బస్ సర్వీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 7)**
తాండూరు పట్టణం నుండి ప్రముఖ పుణ్యక్షేత్రం గానుగాపూర్ కు నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భక్తుల సౌకార్యర్థం నూతన బస్సు సర్వీసును ప్రారంభించినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ లైబ్రరీ చైర్మన్ మురళి గౌడ్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,బివిజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్, డీపీసీసీ మాజీ సభ్యులు పట్లోళ్ల నర్సిములు, తాండూరు పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాలా,సీనియర్ నాయకులు అబ్దుల్ రవూఫ్, ఉత్తమ్‌చంద్, ఉప్పరి మల్లేశం, డిపో మేనేజర్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యువనాయకులు తధీతరులు పాల్గొన్నారు.






# కమ్యూనిటీ మీడియేటర్లు చురుకైన పాత్ర పోషించాలి

● జడ్జి స్వాతి మురారి

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6**




మహబూబాబాద్ జిల్లా లీగల్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ద్వారా మీడియేషన్ లో నిపుణులైన న్యాయకోవిదుల ద్వారా మూడు రోజుల శిక్షణ పొందిన కమ్యూనిటీ మీడియేటర్లు తమ వద్దకు వచ్చిన కమ్యూనిటీ వివాదాలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలని మహబూబాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి పిలుపునిచ్చారు. శనివారం న్యాయమూర్తి కమ్యూనిటీ మీడియేటర్లతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిటీ మీడియేటర్ల శిక్షణ ముగిసి చాలా కాలమైనప్పటికీ ఇంకా మహబూబాబాద్ జిల్లాలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు ఏర్పాట్లు జరగలేదన్నారు. దీనికి సమాధానంగా గార్ల మరియు మహబూబాబాద్ పట్టణంలో త్వరలోనే సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు కమ్యూనిటీ పెద్దలు న్యాయమూర్తికి తెలిపారు. తిరిగి



న్యాయమూర్తి మాట్లాడుతూ కమ్యూనిటీ పెద్దల మాటకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది కాబట్టి ప్రజలకి వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా బాల్యవివాహాలను నిరోధించటం మరియు గంజాయి వంటి మహమ్మారులకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని కోరారు. 18 సంవత్సరాల వయస్సు లోపల బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం కఠినంగా శిక్షిస్తుందని ఈ విషయంలో యువతకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ ఎండీ బయ్యని సరళారెడ్డికి ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు

● కేంద్ర పర్యటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రధానం

● బుయ్యని ఫ్యామిలీకి అభినందనల వెల్లువ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 7)**




తాండూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రముఖ వ్యాపారవేత్త బుయ్యని సరళా రెడ్డికి అరుదైనా గౌరవం దక్కింది.ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ ఎండి గా రెండు తెలుగు రాష్ట్రాలో ఉత్తమ వ్యాపారవేత్తగా అవార్డు అందుకోవడం విశేషం,శుక్రవారం రాత్రి హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రైవేట్ మీడియా సంస్థా రాజ్ న్యూస్ అద్వర్యంలో బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమం నిర్వహించారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర పర్యటక సా%శీ%స్కృతీక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ జాటోత్ రాంచందర్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్లు హజరయ్యారు.తెలుగు రాస్త్రాల్లో ప్రముఖ వ్యాపారవేత్తగా గుర్తుంపు పొందిన ఆర్బిఓఎల్ ఎండి బుయ్యని సరళారెడ్డి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా బిజినెస్ బెస్ట్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.ఉత్తమ అవార్డు అందుకొన్న సరళా రెడ్డికి ప్రముఖుల అభినందనలు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించే విషయం లో బీజేపీ... బీఆర్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలని

● ఎమ్మెల్యే డా మురళీ నాయక్ కోరారు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6**



మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ.... భద్రాచలం ఉట్నూరు లలో బీ.ఈ.డీ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రిని సీ.ఎం రేవంత్ రెడ్డి ని సోయం బాబు... ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కలసి విజ్ఞప్తి చేశారని, దీనికి బీజేపీ.. బి.ఆర్.ఎస్ నేతలు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే కుట్రలకు పాల్పడుతున్నారని అసత్య ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారని,వారి మాటలను నమ్మవద్దన్నారు. కోయ, గోండులు, లంబాడాలను విచ్చిన్నంచేసేందుకు చూస్తున్నారని ఆరోపించారు. మేము అన్నదమ్ముల వలే కలసి ఉంటామన్నారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడా లను తొలగించాలని సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖాలు చేశారాని సుప్రీంకోర్టు ధర్మాసనానికి పూర్తి వివరాలతో రిజాయిండర్ దాఖలు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందన్నారు. వారిద్దరూ మా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని , వారిద్దరితో కేసును ఉపహాసంహరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. యూరియా కొరుత అన్ని రాష్ట్రాలలో ఉందని,నాగార్జున యూరియా మేనేజ్మెంట్ మారడం వల్ల రామగుండంలో యూరియా ఉత్పత్తి చేయకపోవడం చైనా నుంచి దిగుమతి కాక రష్యా ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం కారణంగా యూరియా కొరత ఏర్పడిందన్నారు. త్వరలోనే యూరియా సమస్య తీరిపోతుందని రైతుల ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్ ,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్, దిలీప్, ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, సిద్దు మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు బైక్ ఢీ యువకుడికి తీవ్ర గాయాలు






**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 7)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కంచర్ల శివారులో ఆర్టిసి బస్సు బైక్ ఢీకొనగా వీర్నపల్లికి చెందిన భూతా వినోద్ అనే యువకుడికి తీవ్ర గాయాలు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ హాస్పిటల్ కు తరలింపు ఆసుపత్రిలో క్షతగాత్రుడిని పరమర్శించిన ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ వీర్నపల్లి మాజీ ఉప సర్పంచ్ బోయిని రవి - మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.06) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది పబ్బతి మల్లేష్ తల్లి పబ్బతి రాములమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.శనివారం రోజున వారి నివాస వద్ద బిఆర్ఎస్ గ్రామ నాయకులు కలిసి కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యం,నూనె డబ్బా.బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తన వంతు సహాయంగా రూ.3000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● 119 మంది పేదలకు రూ.39,79,000/- విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

● 96 మంది లబ్ధిదారులకు రూ. 96,11,136/- విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 7)**





అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 119 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 39,79,000/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మరియు పెద్దేముల్, తాండూరు, బషీరాబాద్ మండలాలకు చెందిన 96 మంది లబ్ధిదారులకు రూ.96,11,136/- విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ కార్యక్రమములో మనోహర్ రెడ్డి మాట్లాడుతు పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.నీరుపేదలందరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని అన్నారు.డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,మాజి మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాలా సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేశం,అబ్దుల్ రవూఫ్, ఉత్తమ్‌చంద్ వివిధ మండలాల సీనియర్ నాయకులు, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పి.సి.ఎన్.ఎఫ్ బహుళ ప్రయోజనాల పంట పి.ఎం.డి.ఎస్

● డిస్ట్రిక్ట్ మోడల్ మేకర్ వీర రాఘవయ్య




ప్రకృతి వ్యవసాయ డీపీఎం షణ్ముఖం ఆదేశాల మేరకు అడిషనల్ డి.పి.ఎం పట్టాభిరెడ్డి సూచనల మేరకు ఆర్ టి సి డి .ఏరవిచంద్రప్రసాద్ అనుభవాల మేరకు శనివారం నాడు తిరుపతి జిల్లా ఓజిలి మండలంలోని ఇనుగుంట గ్రామంలో డి.ఎం.ఎం.టి.వీరరాఘవయ్య రైతులకు మోడల్స్ మరియు పి.ఎం.డి.ఎస్ గూర్చి వివరించారు వేసవికాలంలోను రైతులకు అదనపు ఆదాయం సమకూరును వేసవికాలంలోను పశువులకు మేతకు ఉపయోగపడును భూమికి ఆరోగ్యం వాతావరణ సమతుల్యం పోషక విలువలు ఆహారపంటల వల్ల ప్రజల ఆరోగ్యం కుదుటపడుతుంది కలుపు నివారణ జరుగుతుంది భూసారం మెరుగుపడుతుంది. భూమిగుల్లబారి నీటి నిల్వసామర్థ్యంపెరుగుతుంది.పురుగులు-తెగుళ్లనివారించవచ్చును.వాణాపాములువృద్ధి చెందును. మిత్ర పురుగుల శాతం పెరుగుతుంది. భూమి కోతకు గురి కాకుండా కాపాడుతుంది .పంట దిగుబడి పెరుగుతుంది ఎరువులు- పురుగు మందులు వాడకం తగ్గిఖర్చు తగ్గును అశోషియేట్ఫార్మర్స్ .కె. చిన్నయ్య, కె.పెదమస్థానయ్య, కె.చినమస్థానయ్య, డి.రమణయ్య, ఎం.చినపెంచలయ్య పొలంలో పి.ఎం.డి.ఎస్ ఎకరాకు 10కేజీలు 28రకాలు చల్లించుట జరిగింది. ఇనుగుంట ఆర్.ఎస్.కె వి.ఏ.ఏ లక్ష్మీ నారాయణ పి.ఎం.డి.ఎస్ వేసిన రైతులకు ఈ క్రాప్ చేయుట వలనరైతులకుకలుగు ఉపయోగాలువివరించిపి. ఎం.డి.ఎస్వేసిన రైతుల వివరాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మోడల్ మేకర్ వీరరాఘవయ్య అజిత(ఎల్2) అశోషియేట్ పార్మర్స్- కె.చిన్నయ్య, కె.పెదమస్థానయ్య ,కె.చినమస్థానయ్య, డి.రమణయ్య, ఎం.చినపెంచలయ్య, ఎం.మణి, పి.శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

# కల్వల గ్రామంలో మహిళా భక్తులు ఏర్పాటుచేసిన

● గణపతి ప్రత్యేక పూజల్లో చిలువేరు సమ్మి గౌడ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటుచేసిన ఏకదంతుని ప్రత్యేక పూజలకు ముఖ్య అతిథిగా హాజరై వారి ఆహ్వానం మేరకు గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్,ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ప్రత్యేక పూజలు చేసి ఆ వినాయకుని ఆశీర్వాదాలు కరుణ కటాక్షాలు నాతోటి అక్కాచెల్లెళ్లకు వారి కుటుంబాలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం మహిళా భక్తులు మాట్లాడుతూ... మేము అడిగిన వెంటనే స్పందించి ప్రతి సంవత్సరం విగ్రహ దాతగా ఉంటానని చెప్పి విగ్రహం ఇప్పించి ఎల్లవేళలా మాకు సహాయ సహకారాలు అందిస్తున్న మా సోదరుడు సమ్మి గౌడ్ కు మా నుండి అన్ని విధాల సహకారం ఉంటుందని,వారు వారి కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో సంపన్నులై ఉండే విధంగా ఆ వినాయకుని ఆశీర్వాదం నిండు నూరేళ్లు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మహిళా భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమఉపాధ్యాయులకు ఘనసన్మానం



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణంలో తిరుపతి జిల్లా ఓజిలి మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎస్ నాగరాజు (జోషుల వరకండ్రిగ పాఠశాల),జి. మంజుల (గ్రద్దగుంట పాఠశాల) జి. అశోక్ రాజు (ఆరీమానపాడు పాఠశాల), కే భవాని (మానమాల పాఠశాల), జి శ్రీనివాసులు (సగుటూరు పాఠశాల),పి. శేఖర్ (ముమ్మాయిపాలెం పాఠశాల),వి. ప్రసాద్ (మనవాలి పాఠశాల),కే. దుష్యంత రాజు (వీర్ల గునపాడుపాఠశాల),కే. సురేంద్ర (కార్జుమే దుపాఠశాల),పి. కిషోర్ (రాచపాలెం పాఠశాల), సిహెచ్ రమేష్ బాబు (ఎంటిఎస్ పున్నేపల్లి పాఠశాల), రిటైర్మెంట్ ఉపాధ్యాయులు వి. రమణయ్య (కురుగొండ పాఠశాల), ఇ. బాలయ్య (కురుగొండ పాఠశాల), జి.శ్రీలక్ష్మి (ఆచార్ల పార్లపల్లి పాఠశాల),టి. ప్రభావతి (ఓజిలీ పాఠశాల) మొదలగు ఉపాధ్యాయులులకు ఎంఈఓలు శైలజ, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తోటి ఉపాధ్యాయ సిబ్బంది వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు శైలజ, చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మండలంలోని రైతులకు యూరియా కష్టాలు

కొయ్యూరు,జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 6

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలో 22 సచివాలయాలు ఉండగా,కేవలం మంప, యు చీడిపాలెం,శరభన్నపాలెం సచివాలయాలకు మాత్రమే యూరియా సరఫరా చేసారని,ఈ మూడు సచివాలయాల పరిధిలో ఉన్న రైతులకు మాత్రమే యూరియా అందించబడిందని,మిగిలిన 19 సచివాలయాల రైతులకు అధికారులు యూరియా సరఫరా చేయడంలో విఫలం అయ్యారని,ఈ చర్య వలన రైతులు నిరాశకు గురయ్యారని వైసీపీ నాయకులు విమర్శించారు.ప్రభుత్వం ఒక బస్తా యూరియాను కేవలం రూ. 270కి అందిస్తుండగా, మిగిలిన 19 గ్రామ సచివాలయాల పరిధిలోని రైతులు బ్లాక్ మార్కెట్‌లో రూ.900కి కొనుగోలు చేయవలసి వస్తోందని,దీంతో రైతులు ఒక్కో బస్తాకు అదనంగా రూ.650 చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని,అన్ని గ్రామ సచివాలయాలకు యూరియా సకాలంలో,సమర్థవంతంగా సరఫరా చేయాలని,రైతులు బ్లాక్ మార్కెట్ ద్వారా దళారుల చేతుల్లో మోసపోకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని,రైతులకు సబ్సిడీ ధరలో యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.



ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు బిడిజానా అప్పారావు,మండల ఉపాధ్యక్షులు నర్సీ కృష్ణ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలాపు సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక పోతురాజుజిల్లా జాయింట్ ప్రధాన కార్యదర్శి సుమర్ల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు ఎరువులు అందించాలి

- రేగం మత్స్య లింగం అరకు ఎమ్మెల్యే
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచాలని డిమాండ్

జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 6

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంపాడేరు మండల కేంద్ర పరిధిలో గల లోచలిపుట్ నందుబి వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు & పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు క్యాంపు కార్యాలయంలోబిమత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత పోరు “రైతన్నకు బాసటగా” వైఎస్ఆర్సిపి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం బిపాల్గొనడం జరిగింది.

**ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

ఖరీఫ్ సీజన్ వచ్చిందని,సాధారణంగా రైతులు పంటలు వేసిన వెంటనే రైతులకు ఎరువులు సమృద్ధిగాఇవ్వాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపైన ఉందని,కానీ నేటి వరకు కూడా ఈ ప్రభుత్వం ఎరువులుఅందించిన దాఖలలు లేవని ధ్వజమెత్తారు. ఏజెన్సీ గ్రామాలలో ఎక్కడికి వెళ్లినా సరే ఎరువులు అందడం లేదని రైతులు అసహనం వ్యక్తం పరుస్తున్నారని,ప్రభుత్వం సాధారణంగా ఎరువులు పంపిణీ చేసేటప్పుడు 50%శాతం సబ్సిడీతో కేటాయించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని,కానీ నేటికీ కూటమి ప్రభుత్వం ఎరుపులు పంపిణీ చేయలేదని పేర్కొన్నారు.



యూరియాను మార్క్ ఫెడ్ ద్వారా కాకుండా,ప్రైవేట్ వ్యక్తులకు ఎందుకు అప్పగించారని పేర్కొని,రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా ఎందుకు సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు.

ఆదివాసి ప్రాంతంలో ఎరువులు అందించిన సందర్భాలు లేవని ఎద్దేవా చేశారు.

ఖరీఫ్ సీజన్ ముగింపు దశలో ఉన్నందున,తర్వాత ఎరువులు రైతులకు అందించిన నిరుపయోగమని తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులకు ఎరువులు అందించాలని సూచించారు.

ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

మా వైసీపీ ప్రభుత్వ హయాంలో సకాలంలోనే రైతులకు 50% సబ్సిడీతో ఎరువులు,రైతు భరోసా పథకం కింద నగదు అందించిన సందర్భాన్ని గుర్తు చేశారు.

కానీ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో పథకాన్ని అమలు చేసిన,అది కొద్ది మందికి మాత్రమే పథకాన్ని వర్తింప చేశారని ఎద్దేవా చేశారు. బిఅన్నదాత సుఖీభవ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుపరచాలని డిమాండ్ చేశారు.

కాబట్టి ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నాయకులు కళ్ళు తెరిచి ప్రజల యొక్క బాగోగులను గుర్తించి, సకాలంలోనే రైతులకు ఎరువులు సబ్సిడీ మీద పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే ఈ నెల 9న అన్నదాత పోరు'రైతన్నకు బాసటగా వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకుశాంతియుతంగార్యాలీతో,అల్లూరిసీతారామ రాజు జిల్లా ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి,వినతి పత్రాన్ని అందజేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతన్నలకుఅండగావైసిపిపార్టీఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బివైసిపి ఎస్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు & మాజీ పాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి మాజీ అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ వైసీపీ పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదారిరాంబాబువైసిపినేతలుకూడ సుబ్రమణ్యంబాబు రావు కించురు రాంబాబు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే పుట్టగతులుండవు

- 9న భువనగిరిలో జరుగు ప్రజా సదస్సును జయప్రదం చేయండి
- బిజెపి,ఆర్ఎస్ఎస్ చేస్తున్న తప్పుడు కూతలు మానుకోవాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా

(సెప్టెంబర్.06)జనసముద్రం న్యూస్ బీబీనగర్:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్ లకు పుట్టగతులు ఉండవని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.ఈనెల 9న భువనగిరిలోని దివ్య ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం - వక్రీకరణలు అనే అంశంపై జరుగు జిల్లా ప్రజా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో శనివారం రోజున విడుదల చేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ నాడు 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశభక్తియుత పోరాటమని అన్నారు.ఆ పోరాటంలో నేలకొరిగిన 4000 మంది అమర వీరులే మాకు స్ఫూర్తి దాతలని అన్నారు.నాటి పోరాటం వల్ల తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడ్డదని,3 వేలకు పైగా గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా అవతరించాయని గుర్తు చేశారు.వెట్టి చాకిరి,బానిసత్వం నుండి విముక్తులమై నేడు స్వేచ్ఛా





వాయువులను మనం పీలుస్తున్నామంటే,ఆ పోరాటమే కారణమని అన్నారు.కానీ ఆ పోరాటంతో ఏ సంబంధం లేని ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్, బిజెపిలు చేస్తున్న తప్పుడు ప్రచారం హిందూ - ముస్లింల మధ్య తగాదాగా చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు.ఆ పోరాటంలో నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా ముస్లింలు కూడా పోరాడి నేలకొరిగారని అన్నారు.ఆ సాయుధ పోరాటం మతాలకు, కులాలకు అతీతంగా జరిగిందని అన్నారు.ఆ పోరాటానికి మతం రంగు పులుమూతూ నాటి నుండి నేటి వరకు కూడా బిజెపి హిందూ మతం పేరుతో మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ,విభజన రాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారనిఅన్నారు.బీబీనగర్ మండలంలో కొమ్మిడికోదండరామిరెడ్డి,చింతల యాదగిరిరెడ్డి, గుండమ్మ,బందెల రాములు,కొలను శివారెడ్డి ఇంకా అనేకమంది ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొన్నారని అన్నారు.ఈ ప్రాంత విముక్తి కోసం పోరాటంలో కొందరు,అటు తర్వాత తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా రాజకీయాల్లో నిలబడ్డారని గుర్తు చేశారు.వీరి పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈనెల తొమ్మిదిన భువనగిరిలో జరుగు ప్రజా సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు లు హాజరవుతున్నారని అన్నారు.ఇట్టి సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,నాయకులు బండారు శ్రీరాములు,పంజాల జంగయ్య,లోకదాసుపవన్,లింగాలబాలయ్య,నోముల బస్వారెడ్డి,ఆకారంనాగరాజు,మణికుమార్,ఆనంద్,బత్తుల రాజు,మణికుమార్,దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించి తక్షణం రైతులకు సరిపడా యూరియాను అందించాలి
## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.06)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-

యూరియా కొరతను నివారించి తక్షణమే రైతులకు సరిపడు యూరియాను అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శనివారం రోజున భువనగిరి మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆఫీసు ముందు రైతులకు సరిపడును అందించాలని ధర్నా నిర్వహించిన అనంతరం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డికి మెమోరండం ఇవ్వడం జరిగింది.

అనంతరం ధర్నాను ఉద్దేశించి నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు వానాకాలపు పంటకు ముందే వివిధ రకాల ఎరువులు అవసరాన్ని బట్టి తెప్పించుకొని ఎందుకు నిలువ చేసుకోలేదని ప్రశ్నించారు.భువనగిరి మండలం, పట్టణంలో 28 వేల పైగా ఎకరాల భూమిలో 21 వేల ఎకరాల భూమిలో వరి,మిగతా 8 ఎకరాలలో పత్తి,కంది తోపాటు ఇతర పంటలకు సాగు చేసినారని, ఈ సాగు చేసిన పంటలకు 2000 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటికీ 1400 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని,మిగతా




యూరియా ఎప్పుడొస్తదో రైతుల బాధలు ఎప్పుడు తీరుతాయో అని అన్నారు.కేంద్రప్రభుత్వం నుండి యూరియా రాష్ట్రానికి తీసుకురావడంలో బిజెపి మంత్రులు,ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేటు డీలర్లకు ఎట్లా అందిస్తున్నారని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు.ప్రైవేటు డీలర్లు ఒక్కొక్క యూరియా బస్తా పైన రెండు లేదా మూడు వందల రూపాయలకు పైగా అదనంగా తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని,అధిక డబ్బులు తీసుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోని,వారి లైసెన్సులు రద్దు చేయాలని,రైతులకు సరిపడు యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మాయ కృష్ణ,బోలగాని జయరాములు,మండలకార్యదర్శిపల్లెర్లఅంజయ్య,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు,సిపిఎం పట్టణ,మండల కార్యదర్శివర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య,కొండ అశోక్,కమిటీ సభ్యులు పర్వతి బాలకృష్ణ,వల్దాస్ అంజయ్య,బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్,నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు,నాయకులు కొత్త లక్ష్మయ్య,వల్దాసు వెంకటేష్,గాదే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేరువువీధి వరసిద్ధి వినాయక నిమజ్జనం

జనసముద్రంన్యూస్,బిక్కవోలు,సెప్టెంబర్:06

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి లో వెలిసిఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు అనంతరం ఈ రోజు స్వామి వారిని మేళతాలలుతో,బజాభజంత్రీలు తో డోలు సన్నాయిలతో, చిన్నపిల్లలు,మహిళలు కోలాటాలు నడుమ స్వామి వారిని గ్రామ పుర వీధులులో ఉరేగించారు.

ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన స్వామి ధనగజామాల (500రూపాయలు,200రూపాయలు,100రూపాయలు) నోట్లుతో 12లక్షల రూపాయలుతో కడియం గ్రామానికి చెందిన 10 మంది సభ్యులు సుమారు 12 గంటలు శ్రమించి ఈ గజమాలను తయారుచేశారు.చూపరులను ఈ ధనగజామాల ఎంతోగానో ఆకర్షించింది.. చివరిగా గ్రామోత్సవం అనంతరం స్వామివారిని గౌతమినది లో



నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు..

# వేములవాడ నూతన ఈవో రమాదేవికి రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ సన్మానం



జనసముద్రం న్యూస్ వేములవాడ, సెప్టెంబర్ 06

వేములవాడ పార్వతీ రాజన్న దేవస్థానం, వేములవాడలో నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) శ్రీమతి రమాదేవి తమ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఆలయ ఉద్యోగులుఆమెను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అందరూ పాల్గొని, నూతన ఈవోకు శుభాకాంక్షలు తెలిపారు.

# కల్వకుర్తిలో కొడుకు చేతిలో హత్యకు గురైన తండ్రి బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6

కల్వకుర్తిలో పట్టణానికి చెందిన బాలయ్య కొడుకు బీరయ్య చేతిలో హత్యకు గురైన బాలయ్య కుటుంబ సభ్యులను ప్రభుత్వ హాస్పిటల్ లో పరామర్శించిన మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అనంతరం బాలయ్య భార్యను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్య పడద్దని అని అన్నారు అదేవిధంగా అనంతరం హాస్పిటల్లో సందర్శించారు వివిధ గ్రామాలకు చెందిన పాముకాటు గురైన చికిత్స పొందుతున్న



యువకులను పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్త చూసుకోవాలని అదేవిధంగా డాక్టర్లకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను సూచించారు అదేవిధంగా ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మీడియాతో మాట్లాడుతూ ఈ సమాజంలో ఇలాంటి సంఘటనలు ఇలాంటి ఘోరాలు చాలా ఎక్కువ అయ్యాయి దయచేసి కుటుంబ సభ్యులు ఒక్కసారి ఆలోచించండి ఇలాంటి సంఘటనలు చేసేటప్పుడు సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాటన్ మిల్ యూనియన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావుండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు గజమాలతో గన్నే సన్మానం

రాజంపేట మండలం

సెప్టెంబర్ 6 జన సముద్రం న్యూస్.

రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా (AMC) గన్నే సుబ్బనరసయ్య నాయుడు గారిని నియమించినందున శుభ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,రాష్ట్ర ఐటీ శాఖామంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారికి ధన్యవాదాలు తెలియజేసి భారీ గజమాలతో జగన్మోహన్ రాజుగారిని రాజంపేట పార్టీ నాయకులు సన్మానించారు .ఈ సందర్భంగా గన్నే సుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ సిన్సియర్ గా పనిచేసిన ప్రతి కార్యకర్తని పార్టీ గుర్తువస్తుంది అని తెలియజేస్తూ పార్టీ తన పై నమ్మకం ఉంచి AMC ఛైర్మెన్ గా తనను నియమించి



నందున తన భాద్యత మరింత పెరిగిందని, కార్యకర్తలకి అండగా ఉంటూ పార్టీకి మరింత బలం చేకూరే విధంగా పనిచేసి లోకల్ బాడీలో పట్టు సాధించి 2029 లో రాజంపేట లో తెలుగుదేశం పార్టీ ని తప్పకుండా గెలిపించుకుంటామని తెలియజేసారు.


# శ్రీరాంపురంతండాలో ఇంటింటికి బిగించిన నీళ్ళ ట్యాప్లను పరిశీలించిన ఇరిగేషన్ శాఖ అధికారులు



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 06:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురంతండా గ్రామంలో వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి నీళ్ళ ట్యాప్లను బిగించటం జరిగింది. శనివారం సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు బిగించిన ట్యాప్ లను పరిశీలించారు. వారిలో ఏఈ, డీఈ ఉన్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా అడిగొప్పల లక్ష్మీ అమ్మవారి ఆలయం మూసివేత



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 06

07-09-2025 ఆదివారం రోజు చంద్రగ్రహణము సందర్భంముగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం లోని అడిగొప్పల యందు వేంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవాలయమును మధ్యాహ్నం 2 గంటల నుండి మూసి వేయడం జరుగుతుంది. తిరిగి మళ్లీ దేవాలయం ను సోమవారం ఉదయం 5 గంటలకు సంప్రోక్షణ చేసిన తదుపరి పుణ్య కార్యక్రమములు నిర్వహించి భక్తులకు దర్శనమునకు అనుకూలించడము జరుగుతుంది అని ఆలయఅధికారివారుఒకప్రకటనలోతెలియజేయటమైనది . కావున భక్తులు గమనించగలరు.

## త్రికోటేశ్వర స్వామి ని దర్శించుకున్న గోపాలపురం ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



శనివారం అనంతపురంలో జరగబోయే మీటింగ్ ఏర్పాట్లు నిమిత్తం బయలుదేరి మార్గమధ్యలో శ్రీ కోటప్ప కొండ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు దేవస్థానం వారు ప్రత్యేక పూజలు జరిపి ఆశీర్వచనం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యుద్ధనపుడి బ్రహ్మరాజు ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 50వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు ఘనంగా ప్రారంభించారు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 6 ద్వారకా తిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల శ్రీ కృష్ణదేవరాయల కాపుల కళ్యాణం ఫంక్షన్ హాల్ నందు 50వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మరియు జిల్లా యోగాసన అసోసియేషన్స్ వారు రాష్ట్రస్థాయి యోగాసనా పోటీలు నిర్వహిస్తున్నారు ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ సిహెచ్ ఏ ఆర్కే వర్మ పలువురు ప్రముఖులు నాయకులు పాల్గొని ఈ యొక్క రాష్ట్రస్థాయి యోగాసనాల పోటీలను 5,6, తారీకున లో

నిర్వహిస్తున్నారు దాదాపు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అలాగే జాతీయస్థాయి రోయింగ్ క్రీడాకారుడు ఊదర్ల విజయ్, జిల్లా స్పెల్లింగ్ అండ్ రోయింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జోషి, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సాంకేతికను ఉపయోగించాలి :ఎం ఈ ఓ అల్లి సురేష్

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 06:**




పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ నందు ఆంధ్ర ప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమం నియోజకవర్గ అధ్యక్షుడు కొరటా వెంకట రమణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ అల్లి సురేష్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎక్కువగా సాంకేతికతను ఉపయోగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రైవేట్ స్కూల్స్ ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈఓ అల్లి సురేష్ , అసోసియేషన్ ప్రెసిడెంట్ కొరటా వెంకట రమణ, సెక్రటరీ శ్రీనివాసరాజు, జిల్లా ట్రెజరర్ వెంకట్రావు, జాయింట్ సెక్రెటరీ శాస్త్రి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.

## బోధనతో పాటు శోధన కూడా ఉపాధ్యాయులకు ఉండాలి.




**గన్నవరం నియోజకవర్గం(జనసముద్రం న్యూస్)**

బోధన అనేది ఒక సవాలుతో కూడిన వృత్తి, దీనికి సహనం, నిబద్ధత మరియు విద్య పట్ల మక్కువ అవసరం అని ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ కరస్పాండెంట్ షేక్ఇమామ్ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటూ ఉపాధ్యాయులను కోరారు ఉపాధ్యాయ దినోత్సవం పిల్లలకు తమ ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతను, ప్రశంసలను వ్యక్తపరచడానికి ఒక అవకాశాన్ని అందిస్తుంది.

ఉపాధ్యాయుల కృషి మరియు అంకితభావాన్ని గౌరవించడానికి,గుర్తించడానికిఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

ఉపాధ్యాయులు కేవలం విద్యావేత్తలు మాత్రమే కాదుబీ వారు మనకు ఎదగడానికి,నేర్చుకోవడానికి సహాయపడే మార్గదర్శకులు, మరియు స్నేహితులుకూడా. మనం మంచి విద్యను పొందేలా,మెరుగైన వ్యక్తులుగా మారేలా వారు అవిశ్రాంతంగా పనిచేస్తారు.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న మనం ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాము. గొప్ప ఉపాధ్యాయుడు, భారతదేశ రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5న కాబట్టి ఈ తేదీని ఎంచుకున్నారు. ఉపాధ్యాయులను సరైన రీతిలో గౌరవించాలని, అప్పుడే విద్యార్థులు సక్రమంగా నేర్చుకుంటారని డాక్టర్ రాధాకృష్ణన్ విశ్వసించారు.

## నేడు శ్రీ వారి ఆలయం మూసివేత.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఈరోజు ఆదివారం మధ్యాహ్నం నుంచి మూసి వేస్తామని ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు .మహా నివేదన అనంతరం మధ్యాహ్నం 12:30 కు ఆలయం మూసి వేయబడును. రేపు అనగా సోమవారం పుణ్య హావాచనం అనంతరం ఉదయం 9:30 నిమిషాల నుంచి భక్తులకు స్వామివారి సర్వదర్శనం కల్పిస్తామని తెలిపారు.

రద్దు అయినటువంటి సేవలు: ఆదివారం అన్ని ఆర్జిత సేవలు రద్దు .

సోమవారం సుప్రభాత సేవ రద్దు.మిగతా అన్ని సేవలు యధావిధిగా జరుగును. భక్తులు గమనించగలరు.

## కూటమి ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి .

## స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6**

రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ప్రభుత్వం అందించే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

## మంత్రి సత్య కుమార్ కి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు కి ఘన స్వాగతం పలికిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట మండలం సెప్టెంబర్ 6 జనసముద్రం న్యూస్.**

నేడు శనివారం మధ్యాహ్నం ఏ బి చంద్రారెడ్డి కళ్యాణ మండపం నందు రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన నాగోతు రమేష్ నాయుడు గారు తో పాటు రాజంపేటలో జరిగిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ గారికి వారి ఇరువురికి ఘన స్వాగతం పలికిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు . అనంతరం అభినందన సభలో చమర్తి మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు డాక్టర్ సత్య కుమార్ రాజంపేటకు తొలిసారిగా రావడం చాలా అభి నందనీయం అలాగే రాజంపేట అభివృద్ధికి సహకరించాలని ముఖ్యంగా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి ఎక్యుప్మెంట్స్ చాలా కొరతగా ఉందని మంత్రికి తెలపడం జరిగినది. రాజంపేట టిడిపిఇంచార్జ్ చమర్తి అడిగిన వెంటనే రాజంపేటను అన్ని విధాలుగా ఆదుకుంటామని కూటమి ప్రభుత్వంతరుపునమన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారితో చర్చించి అన్ని విధాలుగా రాజంపేట ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగినది.

అంతేకాకుండా రాజంపేట నుండి నాగోతు రమేష్ నాయుడు ఒక కార్యకర్తగా విద్యార్థి దశ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి చేపట్టడం చాలా అభినందనీయమని వారు తెలిపారు. వారు ఇలాంటి మరెన్నో పదవులు చేపట్టాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యానికి ఇవ్వవలసిన బోనస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి..

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్.

**దామరచర్ల మండలం.సెప్టెంబర్ 6.(జనసముద్రం న్యూస్):**

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ నాయకులు ఎర్రా నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు,ఇట్టి సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ వేసవి కాలంలో పండించిన ధాన్యానికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ డబ్బులు విడుదల చేయకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మళ్లీ వర్షాకాలం పంటలు వేయడానికి రైతులు బయట వ్యక్తుల వద్ద నుండి అప్పు తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడి రైతాంగమంతా కూడా అప్పుల ఊబిలో కూరుకు



పోతున్నారని ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం నేడు రైతులకు సరిపడా యూరియా అందించడంలో మరియు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో ఇవ్వడంలో గ్రామ స్థాయిలలో వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేపట్టడంలో పూర్తిగా విఫలమైందనే విషయం కళ్ళకు కొట్టొచ్చినట్టు కనబడుతోందని అన్నారు,అలాగే రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ మరో మూడు నెలలు అయితే ఈ సీజన్ ధాన్యం కూడా కొనుగోలు చేయాలి కాబట్టి తక్షణమే ప్రభుత్వం వేసవి కాలం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ బకాయిలు విడుదల చేసి ఈ రాష్ట్ర రైతాంగం అందరిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులందరిని సమీకరించి ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఇట్టి సమావేశంలోబైరందయానంద్,పాపానాయక్, కోటిరెడ్డి,ఖాజా మొహిద్దిన్,సుభాని,చంద్రకళ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రాంతాలో పోలీస్ ఔట్ పోస్ట్ ఉన్న ప్రయోజనం శూన్యం చెబుతున్న ప్రజలు

**- రెచ్చిపోతున్న తాగుబోతులు**
**- బహిరంగంగా గంజాయి సేవిస్తున్న యువకులు**
**- ఎక్కువైపోయినా పెట్రోల్ దొంగతనాలు**
**- విచ్చల విడిగా రాకపోకలు సాగిస్తున్న పోర్ట్ భారీ వాహనాలు**
**- రోడ్డు దాటాలంటే భయపడుతున్న ప్రజలు**

**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,సెప్టెంబర్6,**




జ్ఞానపురం ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు నేరాల నియంత్రణ కొరకు పోలీస్ ఔట్ పోస్ట్ ను ఏర్పాటు చేశారని కానీ పోలీస్ ఔట్ పోస్ట్ ను ఏర్పాటు చేసిన ఈ ప్రాంతంలో ఎలాంటి మార్పు రాలేదని జరిగే అరాచకం జరుగుతూనే ఉందని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు,,పోలీస్ ఔట్ పోస్ట్ వున్న తాగుబోతులు బహిరంగం గా మద్యం సేవిస్తూ ఉంటారని అలాగే సేక్రేడ్ హార్ట్ స్కూల్ ఫుట్ పాత్ పై గంజాయి కూడా సేవిస్తూ ఉంటారని ఒక్కొక్క సారి తాగుబోతులు ఒకరి పై ఒకరు దాడులు కూడా చేసుకుంటూఉంటారనిఈప్రాంతప్రజలుచెబుతున్నారు ,,అలాగే చర్చ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లోని

సెబాస్టియన్ కాలనీ టిఫిన్ కొట్టు వద్ద రాత్రి 7గంటల నుంచి 12గంటలు వరకు బహిరంగంగా మద్యం పార్టీలు జరుగుతూ వుంటాయని ఆ ప్రాంతం వైపుగా మహిళలు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతూ వుంటారని ఒక్కొక్కసారి ఈ ప్రాంతంలో వీధి దీపాలను అఫ్ చేసి మరి మద్యం సేవిస్తూ వుంటారని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు,,కొంత మంది తల్లి తండ్రులు తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,,చర్చ్ పరిసర ప్రాంతాల్లో స్లీవగుర్తు గోడ వెనుక వైపు గ్రౌండ్ గెట్ వద్ద జ్ఞానాపూర ప్రాంతానికి చెందిన యువకులూ బయట ప్రాంతాలకు చెందిన గుంపులు గుంపులు గా నిల్చొని హల్చల్ చేస్తువుంటారని దీనివలనా చర్చ్ కి వెళ్ళే మహిళలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు,,

జ్ఞానాపురామ్ గెడ్డ రోడ్డు లోని జేఎస్యుఆరం బిల్డింగ్ దాటిన తరువాత పశువుల కొట్టం ప్రాంతంలో అలాగే కొద్దిగా ముందుకు వొస్తే చీకటి ప్రాంతంలో కొంతమంది యువకులు మద్యం గంజాయి సేవిస్తూ వుంటారని అటు వైపుగా వెళ్ళే పోర్టు లో పనిచేసే కార్మికులపై మద్యం గంజాయి మత్తులో దాడులు చేస్తూఉంటారనిఅటువైపుగారాకపోకలుసాగించేకార్మి కులు చెబుతున్నారు,,పోస్టాఫీసు వీధి,గెడ్డ వీధి,సెబాస్టియన్కాలనీపరిసరప్రాంతాలోనిత్యంపెట్రో ల్దొంగతనాలుజరుగుతున్నాయి అని ద్విచక్ర వాహన చోదకులు చెబుతున్నారు,, జ్ఞానపురం మెయిన్ రోడ్డు పై పోర్ట్ భారీ వాహనాలు నియమిత వేళల్లో కాకుండా ఎప్పుడు బడితే అప్పుడు రాకపోకలు సాగిస్తూ ఉంటాయని ఈ ప్రాంతంలో రోడ్డు దాటాలంటే తాము భయపడుతూ ఉంటామని ఈ ప్రాంత ప్రజలు రైల్వే స్టేషన్ కి రాకపోకలు సాగించేప్రయాణికులుఈప్రాంతంలోచదువుకుంటున్న కాలేజీ పాఠశాల విద్యార్థులు తమంత పోర్ట్ నుంచి వొచ్చే భారీ వాహనాలు వలన చాలా ఇబ్బందులు పడుతున్నామనిచెబుతున్నారు,ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వసిబ్బంది పోలీసులు స్పందించితగిన

చర్యలుతీసుకోవాలనితమంతకోరుకుంటున్నామని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు,,

## మదనపల్లి లో మానవత్వానికి, మత సామరస్యానికి ప్రతీకగా హెల్పింగ్ మైండ్స్

**- ముస్లిం యువకుడి అంత్యక్రియల్లో హిందు, ముస్లిం సోదరులు.**
**- సొంత రక్త సంబంధికులు ఎవరరు ముందుకు రాకపోవడంతో, హెల్పింగ్ మైండ్స్ బృందం ముస్లిం యువకుడి అంత్యక్రియలు ఇస్లాం మతానుసారంగా నిర్వహించిన హెల్పింగ్ మైండ్స్.**
**- 13 సంవత్సరాలుగా అలుపెరుగని సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న హెల్పింగ్ మైండ్స్ బృందం.**





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 6:**

సొంత కుటుంబ సభ్యులు, రక్తసంబంధికులు రాకపోయినా మేమున్నామంటూ ఇస్లాం మతానికి చెందిన యువకుడి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్న హెల్పింగ్ మైండ్స్ బృందం. మదనపల్లి లో చిత్తు కాగితాలు ఏరుకొని జీవనం సాగించే యువకుడు స్థానిక ఇందిరా నగర్ లో మరణించడంతో స్థానికుల సమాచారం తో మదనపల్లి టూ టౌన్ పోలీసు వారు మదనపల్లి బోధన ఆసుపత్రి మార్చురీలో అతని మృతదేహం ఉంచారు.

అతని ఆచూకీ మరియు అంత్యక్రియలకు అతని కుటుంబ సభ్యులు ఎవరు ముందుకు రాకపోవడంతో మదనపల్లి టూ టౌన్ పోలీస్ వారు హెల్పింగ్ మైండ్స్ బృందానికి సమాచారం ఇవ్వగా మదనపల్లి ఖబరాస్తాన్ లో ఇస్లాం మతానుసారంగా పవిత్రంగా అతని మృతదేహానికి అంతక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ అంత్యక్రియల్లో హిందూ,ముస్లిం సోదరులు కూడా పాల్గొనడం చాలా విశేషం.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఏ మృతదేహాన్ని కూడా అనాధగా వదలకుండా మేమున్నామంటూ ఆఖరి మజిలీని వారి వారి మతానుసారంగా సాంప్రదాయ బద్దంగా నిర్వహిస్తూ మత సామరస్యాన్ని పెంపొందిస్తూ తమ సంస్థ సేవలు ముందుకు సాగుతున్నాయని మదనపల్లి పరిధిలో ఎవరైనా అనాధలుగా చనిపోతే వారి కుటుంబ సభ్యులు రక్తసంబంధీకులు రాకపోతే ఆత్మ బంధువులుగా హెల్పింగ్ మైండ్స్ సంస్థ ముందుంటుందని పేర్కొన్నారు. మానవతా విలువలను పెంచుతూ,మత సామరస్యం గా సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలను మదనపల్లి పట్టణ ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కమ్మల ఆనంద్,ఫయాజ్,గౌస్,నవీన్, వెల్డింగ్ గౌస్ బాషా పాల్గొన్నారు.

## వినాయక లడ్డు పాట ములగ లమెట్ట గ్రామం లో

**జనసముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 6**

కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ ములగలమెట్ట గ్రామం శ్రీ శ్రీ శ్రీ వర సిద్ధి వినాయక లడ్డు వేలం పాటలో సెగ్గే విజయలక్ష్మి సిదరి రమణ వర సిద్ధి వినాయక యూత్ ఇంకా మరి కొందరు లడ్డు వేలం పాటలో పాలుగోన్నారు దేవుడు పాట 10000 రూపాయలతో ప్రారంభం మొదటిగా వినాయక యాత్ 11000 పలికారు తరు వాత పోటీ మొదలు అయ్యింది అయినప్పటికీ పోట పోటీగా రాగ చివరకి సెగ్గే విజయలక్ష్మి వాళ్ళ ఇద్దరు పిల్లలు కలిసి సెగ్గే దుర్గ ప్రసాద్ సెగ్గే రాణి 31,500 రూపాయలుచివరిగాదేవుడుప్రసాదం(లడ్డు)దక్కించు కున్నారు



## మాచర్ల ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్టీసీ పై అధికారులు

**జనసముద్రం న్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 6**

ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) అప్పలరాజు, జి. నాగేంద్రప్రసాద్, నెల్లూరు ఎగ్జిక్యూటివ్స్ డైరెక్టర్ మరియు ఏ.అజితకుమారి, పల్నాడు డీపిటీవో మాచర్ల డిపో మరియు బస్టాండ్ లను శనివారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా వారు ఆర్టీసీ గ్యారేజ్ నందు మొక్కలు నాటి, గేటు మీటింగ్ నిర్వహించి, స్త్రీ శక్తి స్కీం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే సిబ్బంది నుండి సలహాలు మరియు వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.





## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనార్టీస్ కార్పొరేషన్ డైరెక్టర్ మస్తాన్



**చిన్నమండెం మండలం 06**

మంత్రి స్వగ్రామం బోరెడ్డిగారిపల్లె నందు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ రాయచోటి నియోజకవర్గం నుంచి డైరెక్టర్ గా ఎన్నికైన మస్తాన్ బీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని, వారి సతీమణి హరితమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి తన ఎంపికకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు...

ఈసందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆమె కుశభాకాంక్షలుతెలిపిశాలవతోఘనంగాసన్మానించారు..

## ఏపీ వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా దుర్గారావు నియామకం

## కృతజ్ఞతలు తెలియజేసిన దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 06 :**

పార్టీ కోసం ఎంతగానో కష్టపడి పనిచేసిన తన కష్టాన్ని గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కొమెర దుర్గారావు ని నియమించినందుకు మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి, నరసరావుపేట గౌరవ పార్లమెంట్ సభ్యులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కి మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు హార్దిక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఉపాధ్యాయుడు భావి పౌరుల సృష్టికర్త



**జనసముద్రం న్యూస్,జ్ఞానపురం, విశాఖపట్నం ,సెప్టెంబర్6:**

భారతదేశం సెప్టెంబర్ 5, న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటుంది. “తదుపరి తరం అభ్యాసకులకు స్ఫూర్తినివ్వడం” దీని ఇతివృత్తం. ప్రభుత్వం నిష్ఠ మరియు ఎన్ఎంఎం వంటి కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు మద్దతు ఇస్తుంది, విద్యార్థులను రూపొందించడంలో మరియు దేశ పురోగతికి దోహదపడటంలో మార్గదర్శకులు మరియు రోల్ మోడల్‌లుగా వారి కీలక పాత్రను గుర్తిస్తుంది. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం మరియు గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ సంయుక్తంగా ఈరోజు సెప్టెంబర్ 5, 2025న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు జీవశాస్త్రంలోని వివిధ విభాగాలకు చెందిన గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ విద్యార్థి సభ్యులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ మాట్లాడుతూ డాక్టర్ రాధాకృష్ణ భారత రాష్ట్రపతి అయిన గొప్ప ఉపాధ్యాయుడని అన్నారు. జీవితంలో పురోగతి సాధించడానికి మరియు జాతీయ నిర్మాణంలో సహాయం చేయడానికి అటువంటి గొప్ప మేధావుల నుండి ప్రేరణ పొందాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అధ్యాపక డాక్టర్ సిస్టర్ హేమ, డాక్టర్ నాగరాజు, ఇతర ఉపాధ్యాయులు,క్లబ్ విద్యార్థి అధ్యక్షురాలు ఎ. సంజన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కి ఘనస్వాగతం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 6:**

అంగళ్ళు కు విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ మంత్రి వర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి కి అంగళ్లు కూడలి వద్ద అతనికి ఘనంగా స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ పి. సురేంద్ర యాదవ్



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ లో పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 06 :**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సిఎంఆర్ఎఫ్)చెక్కులుపంపిణీకార్యక్రమంలోపాల్గొంటారు . కావున లబ్ధిదారులు సమయపాలన పాటించి, కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా శాసనసభ్యుల వారి కార్యాలయం కోరడమైనది.

## మదనపల్లి మెడికల్ కాలేజ్ ని ప్రభుత్వ నిర్వహించాలి మరియు మదనపల్లి ని జిల్లా కేంద్రంగా త్వరగా ప్రకటించాలి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్, 6:-**

నేడు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రివర్యులు మదనపల్లి పర్యటన నేపథ్యంలోత్వరత గతిన మదనపల్లి ని జిల్లా కేంద్రంగా ఏర్పాటును స్పష్టమైన ప్రభుత్వ అధికారిక ప్రకటన చేయాలని మరియు మదనపల్లి మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వారి బృందం నేడు వారిని కలిసిమెమోరాండం అందించారు.

## శివ నర్సింగ్ కాలేజ్, రాయచోటిలో 10వ తేదీ మెగా జాబ్ మేళాలి

**రాయచోటి జనసముద్రం సెప్టెంబర్ 6**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని, రాయచోటిలోని, శ్రీ శివ నర్సింగ్ కాలేజ్ నందు ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు లికళాశాల చైర్మన్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఉద్యోగమేళలో యాక్సిస్ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్ శిరిడి సాయి ఎలక్ట్రానిక్స్ కామెంట్ స్టాప్ సొల్యూషన్స్ ఎన్ టి ఈ ఎక్స్ టి ట్రాన్స్ఫర్షన్స్ , ఐసిఐసి ప్రవేట్ లిమిటెడ్ టాటా ఎలక్ట్రానిక్స్ అపోలో ఫార్మసీ యంగ్ ఇండియా శ్రీరామ్ చిట్స్ తదితర కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు.

కావున జిల్లాలోని ఆసక్తి, ఉన్నటువంటి యువతీ యువకులు ఈ క్రింది ఉద్యోగ మెళను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

శివ నర్సింగ్ కాలేజ్, రాయచోటి,:10-09-2025:ఆసక్తిగల అభ్యర్థులు క్రింద తెలుపబడిన లింక్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

రిజిస్ట్రేషన్‌లింక్:https://naipunyam.ap.gov.in/user-registration




మరిన్నివివరములకు9550104260, 9177143181 & 8897776368 నంబర్లను సంప్రదించగలరు.

## నారాయణ ఈ-టెక్నో స్కూల్ గన్నవరం బ్రాంచ్ లో టీచర్స్ డే





**గన్నవరం నియోజకవర్గం(జనసముద్రం న్యూస్)**

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నారాయణ ఇ టెక్నో స్కూల్ గన్నవరం బ్రాంచ్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో చిన్నారి బొమ్మినేని లిఖిత విశేష నాట్య ప్రతిభను అందించింది ఈ వేడుకలలో భాగంగా చిన్నారి చేసిన నృత్యం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను ఎంతగానో అలరించి వారి మనసును తమ ప్రతిభతో గెలుచుకుంది

ఈ సందర్భంగా పాఠశాలలో ప్రిన్సిపాల్ భాషాచిన్నారిని మెచ్చుకుంటూ ఇలాంటి విద్యార్థిని తమ పాఠశాలలో చదవటం ఎంతో ఆనందంగానో గర్వంగానో ఉందని వెల్లడించారు ఈ చిన్నారికి పాఠశాల నుండి ఎప్పటికీ ప్రోత్సాహం ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు ఈ రోజు జరిగిన వేడుకలలో భాగంగా ఇప్పటివరకు చిన్నారి కనబరిచిన నాట్య ప్రతిభను గుర్తించి గురువు ల అందరి చేతుల మీదగా చిన్నారికి చిరు సన్మానం చేసి తమ ప్రేమని వెల్లడించారు ప్రిన్సిపాల్ సార్ భాషా వైస్ ప్రిన్సిపాల్ శిరీష అనూష ఉపాధ్యాయుల అందరి చేతుల మీదగా చిన్నారికి ఈ చిరు సన్మానం జరగటం తనకి ఎంతో ఆనందాన్ని ఇచ్చింది ఇలాంటి వ్యాఖ్య ప్రదర్శనలు ఇంకెన్నో ఇస్తూ స్కూల్ కి మంచి పేరు తీసుకొస్తూ అందరి మనసులను గెలుచుకోవాలని కోరుకుంటున్నారు స్కూల్ టీచర్ సీఎం చంద్రబాబు నాయుడు తాతగారు పవన్ కళ్యాణ్ మామ లోకేష్ మామ ముందు నేను కూచిపూడి నాట్యం చేయాలని నా కోరిక అని చిన్నారి వ్యక్తం చేస్తున్నది

## బియస్పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ మరియు వైస్సార్సీపీ నిస్సార్ అహ్మద్ పై విరుచుకు పడ్డ టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్

**- పి-4 విధానంతో వైద్యవిద్య,వైద్య సౌకర్యాలు మెరుగుపడతాయి**
**- ఫి-4 విదానంపై అపోహ లు సృష్టించడం సమంజసం కాదు**
**- ఎమ్మెల్యే జహాని రాజీనామా చేయాలని కోరడం హాస్యాస్పదం**
**- టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు.**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 6:**

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసమే పిపిపి పద్ధతిలో మదనపల్లిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ స్పష్టం చేశారు.శనివారం నిమ్మనపల్లి సర్కిల్ నందు స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి మెడికల్ కళాశాల విషయంలో ఎమ్మెల్యే రాజీనామా చేయాలని బియస్పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కోరడం హాస్యాస్పదమన్నారు.అలాగే ఆయన చేసిన వ్యాఖ్యలను అర్జె వెంకటేష్ ఖండించారు.గతంలో ఎన్డిఏ ప్రభుత్వం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క మెడికల్ కళాశాలని ఏర్పాటు చేయాలనీ ఇందులో కేంద్రం 60 శాతం,రాష్ట్రం 40 శాతం వాటాతో పాలసీ తెస్తే,రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలం చెందడమే కాకుండా,కేంద్రం ఇచ్చిన నిధులతో అరాకొర భవనాలు నిర్మించి,మౌలిక సదుపాయాలు



సిబ్బందిని నియామకాలు చేయలేకపోయిందన్నారు. దీంతో కాకినాడలో రెండవ ఏడాది తరగతులు అద్దె భవనాల్లో నిర్వహించే దుస్థితి వచ్చిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలు తెస్తే వాటిలో కేవలం ఐదు కళాశాలకు మాత్రమే అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు.ఎన్నికల ముందు వైసిపీ అధినేత జగన్ మెడికల్ కళాశాలల పేరుతో డ్రామా ఆడారన్నారు.అదే తెలంగాణ ప్రభుత్వం అప్పట్లో విజయవంతంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకొందన్నారు.జులై 15న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సరైన భవనాలు, వసతిసౌకర్యాలులేవని నిరకరించిందని పేర్కొన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెటులో వున్నా,పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని గుర్తుచేశారు.కేంద్రంలో ఎన్డిఏలో రాష్ట్రంలో కుటమి ప్రభుత్వంలో పిపిపి పద్దతిలో మెడికల్ కళాశాలల ఏర్పాటు చేయడం వలన ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

ఇప్పటికే మదనపల్లెలో వంద పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వున్నా మెరుగైన వైద్యం కావాలంటే తిరుపతి,బెంగుళూరు,చెన్నై వంటి దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తోందని,ఈ పరిస్థితిలో మెడికల్ కళాశాల సేవలు అందుబాటులోకి వస్తే ఇక్కడే వైద్యంపొందేఅవకాశంకలుగుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేసిందని,ప్రజలు మెడికల్ కళాశాలల విషయంలో అపోహలువిడాలని కోరారు.ప్రతిపక్షాలు పోరాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదని హితవు పలికారు. కాగా మదనపల్లి వైసీపీ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ 60 శాతం వికలత్వం ఉన్నవారికి పెన్షన్లు తొలగిస్తున్నారనిచేసినఆరోపణలుఅర్ధరహితమన్నారు .ఎక్కడైన పెన్షన్లు కోతపెట్టి ఉంటే నిరూపించాలని కోరారు.యూరియా రష్యా,ఉక్రెయిన్ యుద్ధం కారణంగా సరఫరా తగ్గిందని,ప్రభుత్వం వెంటనే చొరవతీసుకునిఅందించేవిధంగాకృషిచేసిందన్నారు. సంక్షేమ పథకాలు అమల్లో చంద్రబాబుతో ఎవరు పోటీ పడలేరన్నారు.టిడిపి రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి విజయమ్మ,నాగమణి,ప్రమీలలు మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం,నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యేని రాజీనామా చేయాలని కోరడంలో అర్ధం లేదన్నారు.ప్రజలు ఓట్లు వేస్తే షాజహాన్ బాషా ఎమ్మెల్యే అయ్యారని,ఇప్పటికైనా బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి విజయమ్మ,రాచవేటివారిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున,ఉషారాణి,నాగమణి, ప్రమీలమ్మ, రాటకొండ భారతి,భువనేశ్వర్ రెడ్డి, గండికోట గణేష్ బాబు,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత నగర్ కాలనీ లో ఘనంగా గణనాథుని ఊరేగింపు..

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల వసంత నగర్ కాలనీ లక్ష్మీ గణపతి స్వామి వారి నందు గణపతి నవరాత్రులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించి శనివారం స్వామివారి ఊరేగింపు సందర్భంగా స్వామివారిని పురవీధుల్లో భక్తుల దర్శనార్థమై భారీ రథంపై భారీ ఫ్లవర్ డెకరేషన్తో అనేక పుష్పాల అలంకరణలతో ఎంతో సుందరంగా స్వామి వారి అంగరంగ వైభవంగా చిత్ర విచిత్ర వేషధారణలతో డీజే బుట్ట బొమ్మలు తో స్వామివారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు స్వామివారికి పుష్ప రథానికి సహకరించిన దాత శ్రీ వినాయక ఫ్లవర్ డెకరేషన్ గువ్వల నాగబాబు కి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రూపేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ వాణిజ్య సేల్ విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ , విచ్చేసి స్వామివారి రథము దగ్గర కొబ్బరికాయ కొట్టి,ఊరేగింపు ప్రారంభించారు.స్వామివారు పురవీధుల్లో దర్శనమిస్తూ అనంతరం స్వామివారిని నిమజ్జనం చేశారు. పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.




## వినాయక నిమజ్జనం లో పాల్గొన్న టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి




**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6**

పట్టణంలోని పాత రాయచోటి కి చెందిన టీడీపీ యువ నాయకులు పదిలం శివ యాదవ్ ఏర్పాటు చేసిన ఎడ్ల బండి వినాయక నిమజ్జనం ఊరేగింపు లో పాల్గొన్న టీడీపీ నాయకులు డాక్టర్ “మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి” సాంప్రదాయపద్ధంగా బ్యాండ్ మేళాలు,బాణా సంచాలు, పూలతో అత్యంత భారీగా ఊరేగింపు చేయడం జరిగింది.....

ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# నలంద హై స్కూల్ నందు ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6**

లక్కిరెడ్డిపల్లి లోని స్థానికంగా నలంద నగర్ లో ఉన్నటువంటి నలంద హై స్కూల్ నందు గురుపూజోత్సవ కార్యక్రమం ని ఘనంగా నిర్వహించారుకరస్పాండెంట్ఏఎస్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ స్కూల్ స్థాపించి 26 వసంతాలు పూర్తి అయిందని ఇక్కడ చదివిన పిల్లలు ఎంతోమంది డాక్టర్స్, ఇంజనీర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఉపాధ్యాయులుగా ఇంకా ఎన్నో రంగాల్లో రాణిస్తున్నటువంటి వారు ఎదురుపడి నమస్కారాలు పెట్టినప్పుడు ఉండే తృప్తి ఏ రంగంలోనూ ఉండదని ఈ ఉపాధ్యాయ వృత్తిలో మాత్రమే ఉంటుందని తెలియజేశారు పిల్లలకు ఒకటి రెండు మూడు నాలుగు తరగతుల ప్రమోషన్లు ఉంటాయని కానీ ఉపాధ్యాయుని అలాంటి ప్రమోషన్లు లేకుండా ఎల్లప్పుడూ ఉపాధ్యాయుని గానే పిల్లల జీవితాలను చక్కదిద్దే ఒకే తరగతిలో ఉంటాడని పిల్లలను ఉద్దేశించి మాట్లాడాడు చీకటి అనే అంధకారానికి వెలుగు అనే చదువుతో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేవాడే ఉపాధ్యాయుడని తెలిపాడు డైరెక్టర్ రమణ మాట్లాడుతూ వృత్తి నుండి రాష్ట్రపతి వరకు ఎలా చేరుకోవాలో సర్వేపల్లి రాధాకృష్ణ ఎలా జీవించాడో పిల్లలకు వివరించాడు పిల్లలు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించాడు తదనంతరం స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కలిసి కరస్పాండెంట్ బాలసుబ్రమణ్యం ను శాలువా కప్పి పూలమాలవేసి గౌరవంగా సత్కరించారు అలాగే పిల్లలు ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అందరినీ గౌరవంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏ ఎస్ బాలసుబ్రమణ్యం, డైరెక్టర్స్ కాటగాని రమణ మన పోటీ రమణ, సాయి మల్లికా, ప్రమీల,శబ్నం, విజయలక్ష్మి,హసీనా, లక్ష్మి, వాయిదా,, నాగేశ్వరమ్మ, అంజాద్,వెంకట్రాంరెడ్డి,సురేఖ,వేణుగోపాల్,ప్రసాద్, రామ్మోహన్,కాసిం, నానితదితరులు పాల్గొన్నారు

# విలేకర్ దండ భాస్కర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే..

**మిర్యాలగూడ పట్టణం.సెప్టెంబర్ 6.(జనసముద్రం న్యూస్):**

మిర్యాలగూడ పట్టణ పరిధిలోని ఈదుల గూడెంకి చెందిన ప్రముఖ టీవీ ఫై మరియు సిటీ కేబుల్ రిపోర్టర్ దండ భాస్కర్ గుండెపోటుతో స్వర్గస్తులైనారు,విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వారి స్వగృహానికి చేరుకొని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు,వారి వెంట పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,సాధినేని శ్రీనివాసరావు,ఎండి షోయబ్,పల్నాటి జానకి రెడ్డి,తిరందాస్ విష్ణు,పునాటి లక్ష్మీనారాయణ,నల్ల గంతుల నాగభూషణం,సుధీర్ కుమార్,గణేష్ మరియు విలేకరులు ఉన్నారు.



# శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్న ప్రసాద భోజనాల పంపిణీ





**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 06:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలుగా కీర్తిశేషులు షేక్ నాసర బుజ్జి ధర్మపత్ని జైతున్ బి జ్ఞాపకార్థం వారి కుమారులు ఎస్కే . వలి, ఎస్కే . బుజ్జి , కెకెవి కార్ ట్రావెల్స్ వారి కుటుంబ సభ్యులు కలిసి 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ సహకరించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్: భవిరి శెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, చింతల శారద, గుండా కమల కుమారి, మద్దు హైమావతి, కజ్జం రామలక్ష్మి , చిన్ని అనంతలక్ష్మి, ఆతుకూరి అంజని, ఊటుకూరి వాణి, సముద్రాల పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారతదేశ వస్తువులపై పన్నుల భారాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఐ డిమాండ్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి**

ద్వారకాతిరుమల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశ వస్తువులపై 50% పన్నులు విధిస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం భారతదేశంపై విధించిన పన్నుల సమస్యల పరిష్కారం కోరుతూ ద్వారకాతిరుమల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ జేవీ సుబ్బారావుకి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గొలిమే




బాల యేసు మాట్లాడుతూ భారత దేశ వస్తువులపై అమెరికా దేశంలోని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశ వస్తువులపై 50% పన్నులు విధిస్తూ నిలువు దోపిడీ చేస్తూ భారతదేశ ప్రజలపై, ముఖ్యంగా రైతులు, పెట్టుబడిదారులపై పన్నులు విధిస్తూ వారి దేశ వస్తువులను మన దేశంలో అతి తక్కువ పన్నులకు విక్రయిస్తూ లాభాలు గడిస్తూ భారతదేశ ప్రజలపై అధిక పన్నుల బారాలు వేస్తూ నడ్డి విరుస్తున్నారని, తక్షణం ఈ సమస్య పరిష్కారం చూపాలని భారత దేశ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలోద్వారకాతిరుమల మండల సిపిఐ కమిటీ సభ్యులు ఎడ్లపల్లి రమేష్, కొప్పుల రామకృష్ణ, ఏపూరి అత్తయ్య, ఏపూరి గిరి, శ్రీకాకుళపు సత్యవతి, ఏపూరి భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం లో ఘనంగా గణనాథుని ఊరేగింపు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల తిమ్మాపురం గ్రామంలో వీర బ్రహ్మంగారి గుడి వద్ద గణపతి నవరాత్రులు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు.

గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం స్వామివారి ఊరేగింపు సందర్భంగా స్వామివారిని పురవీధుల్లో భక్తుల దర్శనార్థమే ఎంతో సుందరమైన పుష్పాలంకరణల తో స్వామివారి ని మేళతాళాలతో చిత్ర విచిత్రమైన వేషాలతో డీజే సౌండ్స్ తో స్వామివారి పురవీధుల్లో దర్శనమిచ్చి అనంతరం నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్రావు, గ్రామ టిడిపి అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ ,ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనంలో ఎమ్మెల్యే చిర్రీ

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

జీలుగుమిల్లి కాపుల బజార్లో ఘనంగా నిర్వహించిన గణేష్ విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక అని తెలిపారు. పండుగలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, యువతలో సేవా భావం, సమాజ పట్ల బాధ్యత పెరగాలని సూచించారు.

ఉత్సవంలో పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే శు భాకాంక్షలు తెలియజేస్తూ, స్థానిక కమిటీ సభ్యుల కృషిని ప్రశంసించారు.





కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,బిజెపి నాయకులు కోలా ధర్మరాజు,కోలా లక్ష్మణ్,జనసేన నాయకులు కోలా మధు,పాలోజిదుర్గాప్రసాద్,నారగానినరేంద్ర,చామన శేఖర్,కొట్టే శాంతి కుమార్,అనిల్,సురేష్,రాజేష్ స్థానిక ప్రజలు, యువత,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విలేకర్ భాస్కర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాను..
# శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.



**మిర్యాలగూడ పట్టణం.సెప్టెంబర్ 6.(జనసముద్రం న్యూస్):**

మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెంకి చెందిన ప్రముఖ టీవీ ఫై మరియు సిటీ కేబుల్ విలేకర్ దండ భాస్కర్ గుండెపోటుతో స్వర్గస్థులు అవడంతో వారి స్వగృహనికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేరుకొని వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయంగా 50 వేల రూపాయలు అందించారు,

అనంతరం మాట్లాడుతూ ఇది సహాయం కాదని దండ భాస్కర్ మీడియా ద్వారా అందించిన సేవలకు వారికి మా బాధ్యతగా అందిస్తున్న గౌరవం అని అన్నారు,అలాగే కార్యక్రమాల అనంతరం మీడియా మిత్రులతో కుటుంబ సభ్యులతో మాట్లాడి అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ వున్నారు.

# ఉనికి కోసం ఆరాటపడుతున్నది మీరే.. టీడీపీ నేతలకు వైసీపీ నేతలు రీ కౌంటర్.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 6**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం “ఉనికి కోసమే వైసిపి నేతల విమర్శలు” అంటూ టిడిపి నేత బంటు లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలకు వైసీపీ నేత తిరుపతి గట్టి కౌంటర్ ఇచ్చారు.

ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం దూసుకుపోతుంది అన్నారు బాగానే ఉంది. అవే సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా ఎలా అమలవుతున్నాయి ఎంతవరకు అమలయ్యాయో మీరు మండల ప్రజలకు వివరించగలరా? అని వైసీపీ నాయకుడు లక్ష్మణ్ ను ప్రశ్నించారు.ఒక్కో ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్న మీ కూటమి ప్రభుత్వం మీ సొంత పంచాయతీలోనే పట్టుమని పదిమందికి కూడా ఉచిత గ్యాస్ పంపిణీ చేయలేదని, తూ తూ మంత్రంగా ఒకరిద్దరికి గ్యాస్ సిలిండర్లు ఇచ్చి మీరు,మీ నాయకులు కలిసి ఫోటోకు ఫోజు ఇచ్చిన సంగతి మర్చిపోయారా!అని సూటిగా ప్రశ్నించారు.

సూపర్ సిక్స్ పథకాలు అన్నింటి గురించి ఇప్పుడు మీరు వివరించాల్సిన అవసరం లేదు.కానీ కేవలం ఈ గ్యాస్ సిలిండర్ల గురించి వివరిస్తే చాలని అన్నారు.మీ పంచాయతీ మొత్తం అవసరం లేదని కేవలం మీ సొంత గ్రామంలో ఎంత మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారో చెప్పాలని అన్నారు.సూపర్ సిక్స్ పథకాలు అనేవి ఎంత అట్టర్ ఫ్లాప్ అయిందో ప్రజల వరకూ ఎందుకు మీ కూటమి నాయకులకే బాగా తెలుసని,కాకపోతే మేముకూడాఉన్నాం కదా అని అనిపించుకోవడానికే మీరు ముందుకొచ్చి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.కొయ్యూరు మండలంలోనే కాదు పాడేరు నియోజకవర్గంలోనే వైసిపి పార్టీ బలంగా ఉందని ఉనికి కోసం ఆరాట పడాల్సిన అవసరం మీకు తప్ప మాకు లేదని వైసీపీ నేతలు బంటు లక్ష్మణ్ కౌటర్ కి రీ కౌంటర్ ఇచ్చారు.

# రెడ్డీస్ కాలనిలో వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో
# రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6**

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు .వినాయకుని వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం రాయచోటీ పట్టణం రెడ్డీస్ కాలని గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం, మరియు గణపతి నగర్ లో ఏర్పాటు చేసిన విగ్రహం దగ్గరికి సాయిూష్, నాగ చైతన్య మరియు కమిటి ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన నిమజ్జనం మరియు పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు వినాయకుని విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు.వినాయకుని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు కి ఘనస్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ ఎన్.ఆర్.ఐ, 2,రోజులు అన్నసంతర్పణ శని ,ఆదివారములు

**కాశీనగరం అప్పారావు సర్కిల్**
**జన సముద్రం, న్యూస్ సెప్టెంబర్ 07**

అంతర్జాతీయ సేవా ట్రస్ట్ రిజిస్టర్ నెంబర్ 165 జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఎన్.ఆర్.ఐ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం మానవత్వం మనందరిదీ మానవసేవే మాధవసేవ అను నినాదం పైన ఆశ్రమం లో వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు దివ్యాంగులకు బాల బాలికలకుఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దాదాపు మూడు సంవత్సరాలుగా నెలలో మూడు రోజులు ప్రత్యేక ఆన్నదానం ఏర్పాటు చేస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు. అందులో భాగంగా 06/09/25,07/09/25 రెండు రోజులు శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి నామంతో ప్రత్యేక శాఖాహారం, ఆదివారం ప్రత్యేకమైన ఆదివారం స్పెషల్ భోజనాలను జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ప్రత్యేకమైన భోజనం , సాయంత్రం అందరికీ అనుకూలమైన ఆల్పాహార అన్న సంతర్పణ కొనసాగుతున్నది 02 రోజులు ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేసి అందరికీ వడ్డిస్తున్నారు, జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య , ఫుడ్ ఆర్గనైజింగ్ కమిటీ భోజనాల (ఫుడ్) ఏజెన్సీ ముంతాజ్ బిబి చాన్, చైర్మన్, స్వామి ఆధ్వర్యంలో జరిపిస్తున్నారు దారిన వెళ్లే బాటసారులు సైతం ఆకలి ఆకలి తీర్చుకొనుటకు అందరి ఆకలి తీర్చుట గొప్ప అవకాశం కల్పించారు కులం, మతం, డబ్బు, ప్రాంతం, వర్గం, రాజకీయం, సంబంధం లేని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఇందులో ఏ ప్రాంతం వారైనా, ఏ వర్గం వారైనా, ఏ మతం వారైనా, ఏ కులం వారైనా, ఏ రాజకీయ పార్టీ వారైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం కల్పిస్తున్నారని ఈ ప్రాంతంను, అప్పారావు సర్కిల్ ,కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అని పిలవబడతారని ఇక్కడ కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయం, డబ్బు, ప్రస్తావనలేని అన్ని కులాల వారు, అన్ని మతాలవారు, అన్ని వర్గాల వారు వసతి పొందే గొప్ప అవకాశాన్ని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ స్వామి స్థాపించారని



మేనేజర్ రఘురామయ్య తెలిపారు.

ముఖ్య గమనిక ఏ ప్రాంతం వారైనా అన్నదానం జరిపించవలసిన వారు పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా లేదా సేవాభావముతో అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులకు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని జీవనజ్యోతి ఆనందనిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్, 9703105755,, 9030068619,9440883354,8501005384,7893603901,8096480915,8688069374,

# శ్రీ వారి సేవ లో హాస్య నటుడు గిరి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి హాస్యనటుడు గిరి శనివారం విచ్చేశారు వారికి ఆలయ అధికారులు పండితులు తూర్పు వైపు గాలి గోపురం వద్ద ఆలయం అధికారులు స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖా మండపంలో వేద పండితులు వేదఆశీర్వచనాలు,స్వామివారి ప్రసాదాలను, శేష వస్త్రాన్ని సమర్పించారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## 2018లో ఆపేసిన పంచాయతీ భవనాన్ని తిరిగి నిర్మించండి.



**కొయ్యూరు.జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 6**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, మూలపేట పంచాయతీ భవనం పూర్తిగా శిదిలామైపోయిందని, దాదాపు పది సంవత్సరాలనుండి ఇలాగే ఉన్న ఏ అధికారి పట్టించుకున్న పాపానపోలేదని పెసా ఉపాధ్యక్షులు దేపూరి రాజుబాబు అన్నారు. 2018 సంవత్సరంలో పంచాయతీ భవనం మంజూరు అయి పునాది వేసినప్పటికి అధికారుల అలాశత్వం వలన బిల్లులు త్వరగా అవకపోవడం కారణంగా దానిని మధ్యలోనే ఆపేసారని,ఇప్పటి వరకు రెండుసార్లు ప్రజా ప్రతినిధుల యొద్దకు వెళ్లి సమస్యను తెలియజేయడం జరిగిందని, పంచాయతీలో సమస్యలు అధికారులకు తెలియజేయడానికైనా పంచాయతీ భవనం లేదని, అందువలన గ్రామ సుపరిపాలన క్లిష్టంగా ఉన్నదని,అధికారులు, కూటమి ప్రజా ప్రతినిధులు చొరవ చూపించి మాకు పంచాయతీ భవనం మంజూరు చేయాలని,గ్రామ సుపరిపాలనకు ఉన్న అవరోదలను తొలగించాలని తెలియజేసారు.

## డిండి ప్రాజెక్టులో మత్స్యకారుడు మృతి



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06: డిండి :**

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన శనివారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డిండి గ్రామంలోని ముదిరాజ్ కుటుంబానికి చెందిన మేకల మల్లయ్య,వయసు(48),డిండి ప్రాజెక్టులో చేపల వేటకు వెళ్లి,జలాశయంలో వలలు వేస్తూ జారిపడి ప్రమాదవశాత్తు మరణించాడు.తోటి మత్స్యకారుల సహాయంతో జలాశయంలో వెతకగా వలలో చిక్కుకొని ఉన్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించినట్లు పోలీసులు తెలిపారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

## వడ్డెమాను నారయ్య మృతదేహానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన సిపిఐ సినియర్ నాయకులు కామ్రేడ్ వడ్డెమాను నారయ్య మృతి చెందారు.శనివారం ఖానాపూర్ గ్రామంలో నారయ్య మృతదేహాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి నల్లగొండ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మరియు సిపిఐపార్టీశ్రేణులునారయ్యమృతదేహాన్ని సందర్శించి, పార్థివ దేహం పై ఎర్రజెండాను కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారయ్య ఖానాపూర్ ఉప సర్పంచ్ గా, టి.గౌరారం ఎంపీటీసీగా, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ మండల పార్టీ కార్యవర్గ సభ్యుడిగా నారయ్య సిపిఐ పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసి స్మరించుకున్నారు. అనంతరం నారయ్యఅంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, సిపిఐ మండల కార్యదర్శులు శ్రీరామదాసు కనకాచారి,దేపా సుదర్శన్ రెడ్డి,సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్,తిప్పర్తి విజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పల్లా రంగా రెడ్డి,రవీంద్ర శర్మ,వల్లమల్ల ఆంజనేయులు,ఎలిమినేటి హుస్సేన్,సోమిడి శ్రీనయ్య,వెంగలయ్య,లచ్చయ్య,సినియర్ నాయకులు రాంరెడ్డి,శాఖ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాజుల చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన నందమూరి మోక్షజ్ఞ పుట్టినరోజు వేడుకలు



**జనసముద్రంన్యూస్,మాచర్ల , సెప్టెంబర్ 06:**

నందమూరి నట సింహం, నందమూరి అందగాడు బాలకృష్ణ కుమారుడు నందమూరి యువ కిశోరం, నందమూరి నట వారసుడు మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పట్టణంలో గాజుల చెన్నయ్య ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాచర్ల పట్టణ తాపీ వర్కర్స్ సంఘ అధ్యక్షులు గాజులు చెన్నయ్య విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి తాపీ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.

## విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్

**జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 6**

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేటలో మారుతీ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్, పరమేష్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వినోద్ కుమార్, తూమ్ శైలేష్, తూమ్ పంచశీల శ్రీనివాస్,జిల్లా మనోజ్, మరియు అసోసియేషన్ సభ్యులు ఆహ్వానం మేరకు శనివారం నాడు విఘ్నేశ్వరుని విశేష పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగాహాజరై, గణనాయకుడి ఆశీర్వాదాలను పొందారు. పూజ అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు, మరియు అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు వేముల మహేష్,పండుగ సూర్య పోలేబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు తధితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా మంచినీటి ట్యాంకు ఏర్పాటు



**జనసముద్రం న్యూస్ 6 సెప్టెంబర్ బిజినపల్లి**

స్వచ్ఛందంగా మంచినీటి ట్యాంక్ ఏర్పాటు గంగారం గ్రామంలో పురాతన ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛందంగా మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ తోట శ్రీనివాసులు 80 వేల సొంత నిధులతో మంచినీటి ట్యాంకును కట్టించడంపై గ్రామస్తులు అభినందించారు. శనివారం నీటి ట్యాంకును భక్తుల సౌకర్యార్థం ప్రారంభించిన మాజీ సర్పంచ్ గుండ్లపల్లి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవాభావాన్ని కలిగి ఉండాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో తన వంతుగా తోట శ్రీనివాసులు పాలుపంచుకోవడం అభినందనీయం అన్నారు. శ్రీనివాసులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి తమ వంతు పాత్రను పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గట్టయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శనేశ్వర స్వామికి చతుర్దశి తిలతైలా అభిషేక పూజలు

**జనసముద్రం న్యూస్ 6 సెప్టెంబర్ బిజినపల్లి**

పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు శ్రీ విశ్వవసు సంవత్సరం భద్రపద మాసం శుక్ల పక్షం శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే చతుర్దశి తిల తైల అభిషేక, అర్చన, ప్రత్యేక పూజలు, అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శని వారం ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో భక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు



అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితంఉంటుందన్నారు. ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీర్పూర్ యువకుడు మృతి

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 07**

శుక్రవారం రాత్రి జన్నారం మండల బాదం పెల్లి శివారులో రోడ్డు ప్రమాదంలో బీర్పూర్ కు చెందిన వ్యక్తి మృతిచెందిన ఘటన జన్నారంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శుక్రవారం రాత్రి సమయంలో బీర్పూర్ గ్రామానికి చెందిన పూదూరి నరేష్ , పూదూరి విష్ణు వర్ధన్ అనే ఇద్దరూ బాదంపల్లి లోని వారి అక్క ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బాదంపల్లి నుండి ధర్మారం మధ్యలో రాత్రి 11:30 సమయంలో బైక్ నడుపుతున్న పూదూరి నరేష్ అతివేగంగా, అజాగ్రత్తగా బైక్ నడపడం వల్ల బైక్ అదుపుతప్పి



పక్కనే ఉన్న కాలువలో పడి బైక్ నడుపుతున్న నరేష్ కి తలపై బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.వెనకాల కూర్చున్న విష్ణువర్ధన్ కు తీవ్ర గాయాలవ్వగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించారు.ఇట్టి విషయంపై పూదూరి నరేష్ తండ్రి పూదూరి గంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై తెలిపారు.

## కన్నుల పండుగగా వినాయక ఫ్రెండ్స్ గణనాథుని శోభయాత్ర



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(సెప్టెంబర్.06),జనసముద్రం న్యూస్:**

పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్పలో 18వ బ్లాకు వద్ద శివ చౌదరి హేండిగా మధు మోహన్ నేతృత్వంలో వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గణనాధుడు నవరాత్రులు పూజలు అందుకొని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా ఆటపాటలతో విఘ్నేశ్వరుడు శోభయాత్రకు బయలుదేరి వెళ్లారు.వినాయక ఫ్రెండ్స్ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో 9 రోజులు పూజలు అందుకున్న మహాగణపతి పెద్ద లడ్డు ప్రసాదాన్ని కొట్టాల అరుంధతి వెంకటేశ్వర రెడ్డి దంపతులు 90,116 రూపాయలకు వేలం పాటలో గెలుపొందారు.అదేవిధంగా 46,016 రూపాయలకు రెండవ లడ్డును గిరగాని శ్రీకాంత్ గౌడ్ కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ మహాగణపతి ప్రసాదం మాకుదక్కడంఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ రాజు,కిరణ్ రెడ్డి,ప్రణీత్,శ్రవణ్ కుమార్,ఆదిత్య,అరుణ్,చందు, మహేష్,చంటి తదితరులు పాల్గొన్నారు.

## లక్షెటిపేట్ బీసీ డిగ్రీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 07**

ప్రభుత్వ మోడల్ డిగ్రీ హాస్టల్ విద్యార్థుల పైన బయటవ్యక్తులువచ్చిదాడిచేయడాన్నీఖండిస్తున్నామని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షురాలు అఖిలాండేశ్వరి తెలిపారు. అసలు కాలేజీ నైట్ వాచ్మెన్ బయట వ్యక్తుల్ని ఎలా లోపలికి రాణించాడు
కాలేజీ నైట్ వాచ్ మెన్ గేటు ఎందుకు మూసి వేయలేదు?నైట్ వాచ్మెన్ అసలు డ్యూటీ చేస్తున్నాడా? కాలేజీ నైట్ వాచ్మెన్ ను వెంటనే సస్పెండ్ చేసి హాస్టల్ విద్యార్థుల మీద దాడి చేసిన బయట వ్యక్తుల మీద పోలీస్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం.
పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఖిలాండేశ్వరి, ప్రభంజనం నాయకులు పనస సతీష్



## గుర్రం జాషువా జయంతి సందర్భంగా వంద కవులలో మఠంపల్లి మండలానికి చెందిన నట ప్రపూర్ణ శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య ఉభయ రాష్ట్రాల్లో తెలంగాణలో ఎంపికైన 42 కవితలలో ఆరో కవితగా శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య గారి ఆరవకవితగా నిలిచింది

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 సూర్యాపేట జిల్లా :**

హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవికుమార్ ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సంస్కృతిక సంస్థ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవసంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కవితల పోటీలు నిర్వహించడం జరిగింది గురువు సమాజాన్ని రూపుదిద్దు శిల్పకళాకారుడు అనే అంశంపై కవితలను స్వీకరించడం జరిగింది కవులు రచయితలు సాహిత్య వేత్తలు మేధావులు సామాజిక స్పృహ కలిగిన మొదలగు వారు ఈ పోటీలలో పాల్గొన్నారు కవిత శీర్షికను వాట్సాప్ ద్వారా తెలుగు కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ సీఈఓ డాక్టర్ యూవీ రత్నం విజయవాడ అంతర్జాతీయ ప్రోగ్రాం డైరెక్టర్ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ దానశీ ఉషారాణి ఆధ్వర్యంలో ఉత్తమ న్యాయ నిర్ణీతల ద్వారా 400 కవితల ను ఎంపిక చేసి 7-9 -2025 ఆదివారం మహాకవి నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా



గారి జయంతి సందర్భంగా అక్కినేని ఆడిటోరియం హనుమంతరాయ గ్రంథాలయం నందు విజేతలకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేసినారు విజేతగా నిలిచిన 100 కవులలో మఠంపల్లి మండలానికి చెందిన నట ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుడ్డు పిచ్చయ్య ఉభయ రాష్ట్రాలలోని తెలంగాణలో ఎంపికైన 42 కవితలలో ఆరవ కవితగా డాక్టర్ గుంటి పిచ్చయ్య కవిత నిలిచింది అని తెలియజేసినారు
ఈ కవితలు పోటీలలో విజయం సాధించడం పట్ల పలు స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు ఉభయ రాష్ట్రాల డాక్టర్ గుడ్డు పిచ్చయ్య అభిమానులు కళాకారులు కవులు స్నేహితులు తదితరులు ఆనంద డోలమాలికలలో తెలియడారు హర్షది రేఖలు తెలియజేసినారు

## మనసా దేవి దర్శనం సకల శుభాలకు సంకేతం. రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా సంఘం అధ్యక్షులు హింగే భాస్కర్.

**జనసముద్రం న్యూస్ 06**
**సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామస్తులు రైతు రక్షణ సమితి హన్మకొండ,కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ కశింపేట గ్రామం కరీంనగర్ జిల్లా లో మానసా దేవి ఆలయాన్నిసందర్శించిఅమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని కోరిన కోరికలు తీర్చే అమ్మ మానసా దేవినీ దర్శించుకోవడం చాలా అరుదుగా జరుగుతుందని మా అదృష్టంగా భావించి అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకుని తెలంగాణ రాష్ట్రంలోని రైతులంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని జగజ్జనని ఆయన లోకమాతను ప్రార్థించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హింగే భాస్కర్ భాగ్యలక్ష్మి తిరుమల మల్లమ్మ పులింటి లావణ్య, కుర్ర చిన్న విజయ, భాగ్య మాధవి రాజేశ్వరి విజయ,మామునూరి ఉమా తదితరులు పాల్గొన్నారు



## గణపతి శోభాయాత్ర లో పాల్గొన ముఖ్యమంత్రి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06 :**
ఎలాంటి హంగూ ఆర్భాటం లేదు. ఎప్పుడూ ఉండే భద్రతా సిబ్బంది కూడా లేదు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఒక సామాన్యుడిలా వచ్చి భక్తుల మధ్య చేరిపోయి గణనాథుల నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించారు.

ట్రాఫిక్ మళ్లింపులు, క్లియరెన్స్ లేకుండా పరిమిత సంఖ్యలోవాహనాలతోసాదాసీదాగా నలుగురైదుగురు వ్యక్తిగత సిబ్బందితో ట్యాంక్ బండ్ వద్దకు వచ్చిన ముఖ్యమంత్రి గారు అక్కడ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల మధ్య చేరిపోయి ఏర్పాట్లు ఎలా ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణపతి బొప్పా... మోరియా.. అంటూ పెద్ద ఎత్తున భక్తుల నినాదాలు మారుమోగుతున్న వేళ..

ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా అక్కడికి చేరుకున్న ముఖ్యమంత్రి గారు భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదిక పైకి ఎక్కి అశేషంగా తరలివచ్చిన భక్తులకు అభివాదం చేశారు. అదే క్రమంలో క్రేన్ నంబర్ 4 వద్దకు వెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఉదయం నుంచే శోభాయాత్ర ప్రారంభమై ఒక్కొక్కటిగా గణపతులు ట్యాంక్‌బండ్ తరలుతుండగా, సాయంత్రానికి మహా గణపతి శోభాయాత్ర ఊపందుకుంది.

ఆ సమయంలో ఒక సాధారణ వ్యక్తిలా ముఖ్యమంత్రి గారు ఆ మహా జనంలో కలిసిపోయి ఏర్పాట్లను పరిశీలించారు.



భక్తులతో కరచాలనం చేస్తూ ముందుకు నడిచారు. హుస్సేన్‌సాగర్‌లో ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్(పీవీ మార్గ్) లో నిరాటంకంగా సాగుతున్న నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లలో పాల్గొన్న సిబ్బందిని అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

**- హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వెల్లడి**
**- మూడు గ్రామాల్లో పనుల జాతరలో అభివృద్ధి పనులను సమీక్షించిన కాంగ్రెస్ నాయకులు..**

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6:**
కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం,రామంచ, చిన్నముల్కనూర్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుతుబుద్దీన్,వంటకాల సంపత్ రెడ్డిలతో కలిసి గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, అంగన్వాడీలు స్కూల్,కిచెన్ షెడ్లు, అదనపు భవనాలు,సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్,గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులుఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొడిగే పరశురాములు.ఎండి కుత్బుద్దీన్,మండల యువజన



కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఉపాధ్యక్షులు పచ్చిమట్ల జగన్,అందే సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ జిల్లేల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మహిళ నాయకురాలు పచ్చిమట్ల లక్ష్మి,ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు దొబ్బల బిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య ,పీచు మల్లారెడ్డి, ఎలగందుల లక్ష్మణ్,నరాల రాజయ్య,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వడియాల సుధాకర్ రెడ్డి, తేలు వెంకన్న,తాజా మాజీ ప్రతినిధులు శ్రీమూర్తి రమేష్, సాంబారి బాబు,చీల లక్ష్మారెడ్డి, ఏలేటి రవీందర్ రెడ్డి,ముస్కులప్రభాకర్ రెడ్డి,గజ్జేల రాములు,బాలకృష్ణ చారి,కవ్వంపల్లి సంజీవ్,కతా తిరుపతి,బొమ్మగాని వేంకటేశ్వర్లు గౌడ్,బద్దం నారాయణారెడ్డి ,వరుగాల ఐలయ్య,దొబ్బాల బాబు,మాతంగి రమేష్ ,ఇరుకుల ఆనంద్,మల్లెల స్వామి,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు పచ్చిమట్లా అజెయ్ గౌడ్,నాయకులు పైడిపల్లి శ్రీనివాస్,గుడిసె ఓదెలు,జిల్లాల రాజిరెడ్డి, పర్శారాములు మల్లయ్య,ముదుగంటి మల్లారెడ్డి, బోయిని గణేష్ ,ఎండీ. రాసుల్ ,శ్రీరాముల చారి, నాగరాజు,రాములు,కొండ కనుకాయ్యా,వెల్దంది వేణుగోపాల్,దిబ్బల తిరుపతి,పైసా లచ్చయ్య ,గుడిసె మల్లికార్జున్,ఆంజనేయులు,ముల శ్రీనివాస్,గట్టు శ్రీనివాస్,పైసా సంజీవ్, అటుకుల సంపత్ రెడ్డి మునేటి జైపాల్ రెడ్డి,మర్రి శ్రీను,బొద్యల సతీశ్, పందిపెల్లి శ్రీను,మరెళ్ళ స్వామి,జంగం శేకర్, యండి.రజాక్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి లో ఎంకైనా ప్రధానోపాధ్యాయులు



**షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06,**
వెంకమ్మ గూడ లోని ప్రభుత్వ పాఠశాలల్లో ని ఉపాధ్యాయుడు జి ,సింహాద్రి నాయుడు గారు జాతీయ శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన ప్రధానోపాధ్యాయులు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విద్యా విభాగం వారు నిర్వహించిన బెస్ట్ ప్రాక్టీస్ లో భాగంగా గత జూన్ (సిసిటిఆర్ టి) రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి,కి ఎంపికైన ఉపాధ్యాయులను జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమాని కి పంపించడం జరుగుతుంది.

దీనిలో భాగంగా వెంకమ్మ గూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి,సింహాద్రి నాయుడు గారిని రాజస్థాన్ లోని ఉదయపూర్ లో గల సిసిఆర్టి శిక్షణ సంస్థలో శిక్షణ తీసుకోవడానికి ఎంపిక చేయడం జరిగింది. అదే సందర్భంగా పది రోజులు పాటు నూతన విద్యా విధానంలో క్రాఫ్ట్ స్కిల్స్ అనే అంశం పైన ఎంపిక అయిన ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుంది అని అనరు.

ఓరియంటేషన్ కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల ( మండల విద్యాధికారి లక్ష్మణ్ ) ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## విముక్త జాతుల దినోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.06)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:**
రవీంద్ర భారతిలో విముక్త జాతుల దినోత్సవం కార్యక్రమ వాల్ పోస్టర్ సంచార జాతుల సంఘము ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మహిళ అధ్యక్షురాలు కోట అనిత సమక్షంలో ఆవిష్కరణ చేసిన పూసల సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి లక్ష్మినారాయణ.

ఈ కార్యక్రమంలో కోశాధికారి మర్రి వెంకటేష్,బీబీనగర్ మండలం అధ్యక్షులు మర్రి ఆనంద్,గౌరవ అధ్యక్షులు మర్రి శంకర్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,ఉపాధ్యక్షులు గుంటిపల్లి శ్రీనివాస్,కమిటీ సభ్యులు పసునూరి సతీష్,మర్రిశ్రీధర్,పసునూరి భారతమ్మ,మర్రి అరుణ,



వసంత,పద్మ,రమాదేవి,సంధ్యసుశీల,మర్రిశివ,గుంటిపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**జనసముద్రం న్యూస్ 6 సెప్టెంబర్ బిజినపల్లి**
బిజినపల్లి మండలం ప్రాథమికోన్నత పాఠశాల కారుకొండలో ఈరోజు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కారుకొండ గ్రామస్తులు మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయు లందరినీపూలమాల, శాలువాతో సన్మానించారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వారు గురువు మాత్రమేనని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ రామకృష్ణ ఉపాధ్యాయులు రామకృష్ణ ,ఇంద్రాణి ,భాగ్యలక్ష్మి, , శ్రీకాంత్,లావణ్య, చెన్నమ్మ విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## చేవెళ్ల లో నూతన సివిల్ కోర్టు ప్రారంబోసవం





**చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06**
రంగారెడ్డి జిల్లా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవంలో పాల్గొన్న చేవెళ్ళ శాసనసభ్యులు శ్రీ "కాలే యాదయ్య" .చేవెళ్ళ పట్టణంలో నూతనంగా నిర్మించిన రంగారెడ్డి జిల్లా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ను గౌరవనీయులైన శ్రీ న్యాయమూర్తి అభినంద్ కుమార్ షావిలి ప్రారంభించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మరియు రంగారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి గార్లతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు శ్రీ "కాలే యాదయ్య. అనంతరం అభినందన్ కుమార్ షావిలి గారిని ఎమ్మెల్యే శాలువా, పుష్పగుచ్చంతో సన్మానించడం జరిగింది.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్ 06**
హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరిగాయి..

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పద్మశాలి సంఘం అధ్యక్షులు సుంకేనపేల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి సేవా సంఘంలో ప్రతిష్టించిన గణపతి విగ్రహ దాత సబ్బని భవాని-సత్యనారాయణ సహాయంతో మరియు కుల బాంధవుల సహాయ,సహకారాలతో నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు మరియు గ్రామ ప్రజలకు పద్మశాలి సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు..



## ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ.



**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్: సెప్టెంబర్ 05:**
మున్సిపాలిటీ లోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో సీజనల్ వ్యాధులు,దోమలు ప్రభలకుండా జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత ఆదేశాల మేరకు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ ఆద్వర్యంలో శనివారం అన్ని హాస్టల్స్ లో అల్ఫాసైఫర్ మైత్రిన్ అనే దోమల మందును పిచికారీ చేసినట్లు తెలిపారు. ఈ సీజన్ లో మొదటి రౌండ్ వేసిన 45 రోజుల తర్వాత తిరిగి రెండవ రౌండ్ లో దోమల మందును పిచికారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, హెచ్ఈఓ లక్మణ్ స్వామి, హెల్త్ అసిస్టెంట్ లు ఇసాక్,గఫూర్,ఏఎన్ఎం లు సారా జ్యోతి, చిలుకమ్మ , కాంట్రాక్టర్ మొండయ్య , ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram